




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 13 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 328 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## అసెంబ్లీకి రాని కెసిఆర్ నల్గొండకు ఎలా వెళ్తారు



# పాపాల భైరవుడు రావాల్సిందే

### గత పదేళ్లలో కేసీఆర్ పాపాలపై చర్చ జరగాల్సిందే..
### పద్మారావుకు ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలి
### కేసీఆర్ సీట్లో ఆయన కూర్చోవడంతో సీఎం సూచన

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):**
ప్రధాన ప్రతిపక్ష (బీఆర్ఎసఎల్పీ) నేతగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు బాధ్యత అప్పగించాలని ఆ పార్టీ నాయకత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రతిపక్ష నాయకుడిగా పద్మారావు అర్హుడని, నిజమైన ఉద్యమకారుడు, తెలంగాణ కోసం నిజంగా కొట్లాడే వ్యక్తి అని అన్నారు. అలాంటి వారిని ప్రతిపక్ష నేతగా నియమిస్తే తెలంగాణ సమాజానికి మేలు జరుగుతుందన్నారు. సోమవారం కృష్ణా ప్రాజెక్టులు, కేఆర్ఎంబీకి అప్పగింత అంశంపై శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా.. కేసీఆర్‌కు కేటాయించిన సీట్లో పద్మారావు కూర్చోవడాన్ని గమనించిన రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మొన్న చూసినప్పుడు ఆ కుర్చీ ఖాళీగా ఉండె. ఆ కుర్చీలో ఇప్పుడు పద్మన్న కూర్చున్నడు. ఆయనకు బాధ్యత ఇస్తే.. ఆయనైనా ప్రతిపక్ష నేత బాధ్యత నెరవేరుస్తడు" అని రేవంత్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడు సభకు ఎందుకు రాలేదని, ఎందుకు మొహం చాటేశారని ప్రశ్నించారు. "కృష్ణా జలాల గురించి ముఖ్యమైన చర్చ జరుగుతుంటే.. బీఆర్ఎస్ పార్టీ యజమాని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి కదా? తెలంగాణ ప్రజల జీవితాలపై మరణశాసనం రాసే పరిస్థితులు ఉత్పన్నమైతే సభలోకి రాకుండా, సభలో జరుగుతున్న చర్చలో అభిప్రాయం చెప్పకుండా ఎటెటో పోతున్నడు. చంద్రశేఖరరావును సభలోకి రమ్మనండి.. చర్చలో పాల్గొనమనండి. ఈ పదేండ్లలో జరిగిన పాపాలకు కేసీఆరే కారణం. పాపాల భైరవుడు కేసీఆర్ సభలోకి వచ్చి చర్చ చేస్తే... మేం సమాధానం చెప్తాం. కేసీఆర్ సభకు వస్తే ఎంత సమయమైనా చర్చ చేద్దాం" అని రేవంత్ అన్నారు. ప్రాజెక్టులను అప్పగించేది లేదనేదే తీర్మానం సారాంశమని, దానికి అనుకూలమో, వ్యతిరేకమో బీఆర్ఎస్ తొలుత స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష సభ్యుల మాటల వల్ల శత్రువులకు బలం చేకూరుతుందని, శత్రువులకు, దొంగలకు సద్దిమూట మోసే విధానం మంచిది కాదని హితవు పలికారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని సూచించారు.



# అసెంబ్లీలో హరీశ్ అష్టావధానం

### సీఎం రేవంత్ సహా 8 మంది మంత్రులకు హరీశ్ సమాధానం
### అధికారపక్షానికి దడ
### గుక్కతిప్పుకోకుండా సమగ్ర వివరణ
### అదే వేగంతో ప్రభుత్వంపై ప్రశ్నలు
### సమాధానాలు వెతుక్కున్న మంత్రులు
### నష్ట నివారణకు పడరానిపాట్లు



# దేశ సంస్కృతికి మోదీ అంబాసిడర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):**
దేశ సంస్కృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక అంబాసిడర్ అని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ అన్నారు. సోమవారం మాదాపూర్ శిల్పకళా వేదికలో దక్షిణ భారతీయ సంస్కృతి కేంద్రాన్ని.. అలాగే భారత్ కళా మండపాన్ని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పద్మశ్రీ అవార్డులకు ఎంపికైన ఐదుగురిని సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో సంగీత్ నాటక్ అకాడమీచే దక్షిణ భారతీయ సంస్కృతి కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. భారత ప్రభుత్వం ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా అనేక కార్యక్రమలు చేపట్టినట్లు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో కళాకారుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తామని అన్నారు.
ఈ రోజు మొత్తం మూడు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 30 కోట్ల వ్యయంతో 700 మంది కూర్చునే ఘంటశాల వెంకటేశ్వర రావు పేరుతో ఒక ఆడిటోరియానికి భూమి పూజ చేసినట్లు వివరించారు. కళాకరులను మరింతగ ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జీ 20లో జరిగిన ప్రతి సదస్సులో కూడా భారతీయ సంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు చేపట్టినట్లు చెప్పారు. మోదీ అధ్వర్యంలో అయోధ్యలో 550 సంవత్సరాల కళా నెరవేరిందన్నారు. కాకతీయుల నిర్మించిన వరంగల్‌లోని వెయ్యి స్థంభాల ఆలయాని అదే పోలికలతో పునర్ నిర్మిస్తున్నామని అన్నారు. గిరిజనులకు సంబంధించి ట్రైబల్ మ్యూజియాన్ని ఈ నెలలోనే హైదరాబాద్‌లో శంకుస్థాపన చేస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



## తెలంగాణలో భారీగా
# ఐపీఎస్‌ల బదిలీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో పలువురు ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. 12 మంది అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మల్టీజోన్-2 ఐజీగా రాచకొండ సీపీ సుదీర్‌బాబును బదిలీ చేసింది. ఆయన ఇటీవల రాచకొండ సీపీగా వెళ్లిన విషయం తెలిసిందే. అలాగే ఆయనకు

మిగతా 2లో..




# బలపరీక్ష నెగ్గిన నితీశ్!



పట్నా, ఫిబ్రవరి 12: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ నేతృత్వంలోని జేడీయూ-బీజేపీ సర్కారు బలపరీక్ష నెగ్గింది. సోమవారం బిహార్ అసెంబ్లీలో పలు నాటకీయ పరిణామాల మధ్య నితీశ్ ప్రభుత్వం విశ్వాస పరీక్షలో విజయం సాధించింది. తొలుత సీఎం నితీశ్‌కుమార్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌ల మధ్య మాటల యుద్ధం నడిచింది. నితీశ్ సభలో మాట్లాడుతూ.. ఆర్జేడీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ ప్రభుత్వ హయాంలో భారీగా అవినీతి జరిగిందని, దానిపై తమ (ఎన్డీయే) సర్కారు దర్యాప్తు చేపడుతుందని వెల్లడించారు. 2005కు ముందు బిహార్‌లో ఆర్జేడీ ప్రభుత్వ పాలనలో శాంతిభద్రతలే లేవని, మతపరమైన హింసాత్మక ఘటనలు అనేకం జరిగాయని ఆరోపించారు. ఆర్జేడీ నేత, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్.. నితీశ్‌పై మండిపడ్డారు. 'పల్టు కుమార్' అంటూ విమర్శలు గుప్పించిన ప్రధాని మోదీతోనే నితీశ్ చేతులు కలిపారని ధ్వజమెత్తారు. నితీశ్ మళ్లీ కూటమి మారరని

## సీఎం రేవంత్ రెడ్డితో
# షర్మిల భేటీ



2లో..

## ప్రాజెక్ట్‌లపై తీర్మానం చేసి
# తప్పు సరిదిద్దుకోండి



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):**
కృష్ణ నదిపై ఉన్న ప్రాజెక్టు లను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించ బోమంటూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. చేసిన తప్పును సరిదిద్దు కోవాలని రాష్ట్ర ప్రభుత్వా నికి సూచించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ లేనిపోని ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. అసెంబ్లీలో ఆవరణలో సోమవారం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ నీటి హక్కులను వదులుకునే మనిషి కాదన్న సంగతి ప్రజలందరికీ తెలుసన్నారు. జలాల సాధన కోసమే తెలంగాణ ఉద్యమం చేశామని, కాబట్టి నీటి హక్కుల విషయంలో కేసీఆర్,

మిగతా 2లో..

## బాలకృష్ణ ఆస్తుల రిజిస్ట్రేషన్
# నిలిపేయండి

### కుటుంబసభ్యుల పేరునా భూముల కొనుగోలు
### 22 మంది వ్యక్తుల భూములు ఫ్రీజ్ చేయండి
### కలెక్టర్ హన్మంతు జెండగేకు ఏసీబీ లేఖ





# పోలీసు ఉద్యోగాల భర్తీ..
## హైపవర్ కమిటీతో సీఎం భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):**
పోలీస్ నియామకాల్లో జీవో నెంబర్ 46 రద్దు సాధ్యాసాధ్యాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు హైపవర్ కమిటీతో సమావేశమై చర్చించారు. త్వరలో పలు పోస్టులకు సంబంధించి నియామక పత్రాలు జారీ చేయనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు, ఈ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలి? అనే అంశంపై అడ్వొకేట్ జనరల్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు, ఏజీ సుదర్శన్ రెడ్డి, అదనపు

మిగతా 2లో..

# అసెంబ్లీలో హరీశ్ అష్టావధానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):**

తెలంగాణ శాసనసభలో సోమవారం అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రతిపక్ష పార్టీ తరఫున శాసనసభలో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్(కేఆర్ఎంబీ) తీర్మానంపై జరిగిన చర్చలో బీఆర్ఎస్ తరఫున మాట్లాడిన మాజీ మంత్రి హరీశ్‌రావు అధికారపక్షాన్ని అల్లాడించారు. సీఎం సహా 8మంది మంత్రులకు సమాధానమిచ్చి అష్టావధాని అనిపించుకున్నారు. ఆయన సమాధానాలతో ఆత్మరక్షణలో పడిపోయిన అధికారపక్షానికి ఏం చేయాలో అర్థంకాక చివరికి కామెంట్లు మొదలుపెట్టింది. వాటికి కూడా హరీశ్ దీటుగా సమాధానమిచ్చారు. అసెంబ్లీ సమావేశాల లైవ్ చూస్తున్నవారు హరీశ్ మాట్లాడుతుంటే కదలకుండా వీక్షించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయం గురించి చెప్తూనే తన ప్రసంగానికి అడ్డువచ్చిన వాళ్లను కూడా తూర్పారబట్టారు.

పంచ్ డైలాగులతో సమాధానాలు

సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ పంచ్ డైలాగులతో అధికార పక్షాన్ని ఉక్కిరిబిక్కిరి చేశారు. "ప్రభుత్వం కేఆర్ఎంబీ గురించి చెప్తూ రూపొందించిన పుస్తకానికి అవాస్తవాల పుస్తకం అని పేరు పెట్టండి. మేం మీలా ప్రిపేర్ కాకుండా రాలేదు. మంచిగ ప్రిపేర్ అయి వచ్చినం. మీరు అడిగిన ప్రతీదానికి ఆన్సర్ చేస్తాం', 'స్పీకర్‌గారూ.. ఇప్పుడు రేవంత్‌రెడ్డిగారు కూడా తెలంగాణ ఉద్యమం గురించి, తెలంగాణ గురించి మాట్లాడడం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉన్నది', 'వెంకన్నా కొంచెం ఓపిక పట్టు.. అన్నింటికీ ఆన్సర్ చెప్తా..ఎందుకు ఇట్ల మాట్లాడుతున్నవే. బీపీ పెరిగినట్టుంది. బయటకు వెళ్లి ఒక బీపీ గోళీ వేసుకొని రా', 'ఉత్తమన్న సీఎం కాలేదన్న ఫ్రస్టేషన్‌లో ఉన్నట్టున్నడు'.. వంటి పంచ్‌డైలాగులు అనేకం వేశారు. ఒక దశలో హరీశ్‌రావును కట్టడి చేసేందుకు అధికారపక్షం నుంచి అనేక మందిని ప్రయోగించారు. ఒకరి తర్వాత ఒకరుగా మంత్రులు హరీశ్‌ను వెంటాడారు. అయినప్పటికీ ఆయన ఏమాత్రం తొణకలేదు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తలోవైపు హరీశ్‌ను ప్రశ్నలతో, ఎదురుదాడితో నిలువరించే ప్రయత్నం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా మైక్ తీసుకొని మాట్లాడారు. హరీశ్ ప్రసంగాన్ని మొత్తం 25 సార్లు అడ్డుకొనే ప్రయత్నం చేశారు. సోమవారం సభ మొదలైనప్పటి నుంచి ముగిసేవరకు హరీశ్‌రావు కేంద్రంగానే సభ జరిగిందంటే అతిశయం కాదు. చివరకు హరీశ్‌రావు ప్రశ్నలు అడుగుతుంటే మంత్రులు సమాధానం చెప్పలేక విషయాన్ని కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేసే స్థాయికి వెళ్లారు.

కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు

హరీశ్‌రావు ప్రసంగంపై కేటీఆర్ 'ఎక్స్'వేదికగా స్పందించారు. హరీశ్ అద్భుతంగా మాట్లాడారని, కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలను పటాపంచలు చేశారని, కృష్ణాజలాలు, కేఆర్ఎంబీ గురించి కాంగ్రెస్ చెప్తున్నది సత్యదూరమని సాక్ష్యాధారాలతో సహా చెప్పారని ప్రశంసించారు. మంగళవారం నల్లగొండ బహిరంగ సభలో పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలను, రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని ఎండగడ్తారని పేర్కొన్నారు.

# పాపాల భైరవుడు రావాల్సిందే

కరీంనగర్‌లో తరిమితే పాలమూరుకు..

2009లో కేసీఆర్‌ను కరీంనగర్ నుంచి అక్కడి ప్రజలు తరిమితే పాలమూరుకు వచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి సమయంలో పాలమూరు ప్రజలు ఆదరించి గెలిపిస్తే.. ఆ జిల్లాకు సంబంధించి కృష్ణా జలాలపై చర్చ జరుగుతున్నప్పుడు సభకు రాకుండా ఫాంహౌసలో దాక్కున్నారని విమర్శించారు. "దక్షిణ తెలంగాణ ప్రజలు కృష్ణా జలాల మీదే ఆధారపడి జీవిస్తున్నారు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 10 లక్షల మంది వలస వెళ్లి.. బొగ్గుబాయిలో, ముంబైలో తట్టపని చేసుకుంటూ బతుకుతున్నారు. కేసీఆర్‌ను 2009లో కరీంనగర్ జిల్లా ప్రజలు తరిమితే.. అక్కడి నుంచి పారిపోయి పాలమూరుకు వలస వచ్చిండు. ప్రజలు అయ్యోపాపం వలస వచ్చాడని ఆదరించి ఎంపీగా గెలిపిస్తే అటే పోయిండు. ఇవ్వాళ అలాంటి జిల్లాకు సంబంధించి కృష్ణా జలాలపై చర్చ జరుగుతుంటే ఆ మహానుభావుడు ఇక్కడికి రాకుండా ఫాంహౌసలో దాక్కొని తెలంగాణ సమాజాన్ని అవమానిస్తుండు. ఇంత కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు, సభ మొత్తం ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించేది లేదని, కృష్ణా జలాల్లో 68 శాతం వాటా ఇవ్వాలని తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు హుందాగా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఇక్కడ కూర్చొని ఈ తీర్మానానికి మద్దతు పలికి, తెలంగాణ హక్కుల మీద, తెలంగాణ నీళ్ల విషయంలో ఒకేమాట మీద నిలబడ్డామని ఏపీ నుంచి కేంద్ర ప్రభుత్వం వరకు ఒక సందేశాన్ని పంపాల్సిన సందర్భంలో సభకు రాకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వారిని (హరీషరావు)ను పంపించి పచ్చి అబద్ధాలు మాట్లాడిస్తున్నారు" అని రేవంత్ ధ్వజమెత్తారు.

నీటి వాటాను అమ్ముకున్నదెవరు?

తెలంగాణకు అన్యాయం చేసింది.. కృష్ణా జలాల్లో రావాల్సిన వాటాను తెగనమ్ముకున్నది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ నీళ్ల దోపిడీకి.. చేపల పులుసుకు అలుసిచ్చిందెవరో చర్చలో తేలాలన్నారు. ముఖ్యమంత్రిగా, నీటి పారుదలశాఖ మంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలో.. అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ, నీటిపారుదలశాఖ సెక్రటరీగా ఉన్న స్మితా సబర్వాల్ అధికారికంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారని తెలిపారు. స్మితా సబర్వాల్ లేఖ రాశారని ఒక్కరోజైనా చెప్పారా? అని ప్రశ్నించారు. ఈరోజు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ తీసుకొచ్చి బయట పెట్టిన తర్వాత.. లేఖ రాసింది నిజమేనంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని, అప్పటి ముఖ్యమంత్రి ఆలోచన విధానంతోనే రాసినట్లు చెబుతున్నారని విమర్శించారు. "అసలు మీ బాధ ఏంది? కేఆర్ఎంబీకి అప్పజెప్పాలనా? వద్దనా? వద్దని మేము తీర్మానం పెట్టినపుడు చర్చలకు తావెక్కడిది? ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మానానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఎందుకు చెప్పడంలేదు? పదండి ఢిల్లీకి పోదామనే మాట నోటికి ఎందుకు వస్తలేదు?" అని రేవంత్‌రెడ్డి నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీలో ఎవరికీ విలువలేదని, మాటకు మనుషులకు, అభిప్రాయానికి కూడా విలువలేదని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు మాట్లాడటానికి కూడా ఏమీ లేదన్నారు.

## హుక్కా పార్లర్లపై నిషేధం

**అక్రమాలకు పాల్పడితే ఏడేండ్ల వరకు కఠిన శిక్ష**

**ఈ-సిగరెట్లు, గుట్కా వాడకంపై ఉక్కుపాదం**

**సిగరెట్, పొగాకు ఉత్పత్తుల చట్ట సవరణబిల్లుకు ఆమోదం**



హైదరాబాద్, ఫిబ్రవరి 12 : తెలంగాణలో హుక్కా పార్లర్లపై నిషేధం విధిస్తున్నట్టు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. 'సిగరెట్, పొగాకు ఉత్పత్తుల చట్టం-2003'కు చట్ట సవరణ చేసే బిల్లును మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా.. శాసనసభ, శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఈ బిల్లు విషయమై మండలిలో మంత్రి మాట్లాడుతూ.. సిగరెట్ కంటే హుక్కాపొగ మరింత హానికరం అన్నారు. బొగ్గు ఉపయోగించడం వల్ల కార్బన్ మోనాక్సైడ్ విడుదలతుందని, హుక్కా తాగే వారి వల్ల చుట్టుపక్కల వారికి కూడా ప్రమాదం పొంచి ఉండటంతో హుక్కాపార్లర్లపై నిషేధం అవసరమని సీఎం భావించారని, కేబినెట్‌లోనూ ఆమోదం తీసుకొని సభ ముందుకు తె చ్చామని చె ప్పారు. పాఠశాల విద్యార్థులకు సిగరెట్లు, ఈ-సిగరెట్లు, గంజాయి, గంజాయి చాక్లెట్లు వంటివి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుట్కాలు, హుక్కా, పొగాకు వంటి వాణిజ్య, ఉత్పత్తి ప్రకటనలను పూర్తిగా నిషేధిస్తున్నట్టు వెల్లడించారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే ఏడాది నుంచి ఏడేండ్ల వరకు కఠినంగా శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. పొగాకు, సిగరెట్లు, హుక్కా, గంజాయి తీసుకోవడం వల్ల యువత పెడదోవ పడుతున్నారని చర్చ సందర్భంగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే నిర్ణయాలు ఏవైనా ఓ తల్లిగా స్వాగతిస్తున్నానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు.

## పార్టీ పేరు మార్చినప్పుడే పేగుబంధం తెగింది

టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా పేరు మార్చిన నాడే తెలంగాణతో ఆ పార్టీకి ఉన్న పేగుబంధం తెగిందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కంటే ఎక్కువ దోపిడి జరిగిందని ధ్వజమెత్తారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజలకు కళ్లకు కట్టినట్టుగా చూపించారని తెలిపారు. అధికార దాహంతో, అవినీతికి పాల్పడి పక్క రాష్ట్రంలోని సీఎం జగన్‌తో కుమ్మక్కై.. బీఆర్ఎస్ పేరు పెట్టి ప్రధాని పీఠానికే టెండర్ పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇక కాంగ్రెస్ పార్టీదే అధికారమని పేర్కొన్నారు.

ఏనాడైతే టీఆర్ఎస్ పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చిన నాడే తెలంగాణతో వారి పేగు బంధం తెగిపోయిందంటూ ఫైర్ అయ్యారు. అసెంబ్లీలో నోటికొచ్చినట్లుగా బీఆర్ఎస్ నాయకులు అబద్ధాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టినా.. ఇంకా మీకు బుద్ధి రాలేదా అంటూ తీవ్ర స్వరంతో అన్నారు.



## ఆలయ నిర్మాణాలకు సహకరించాలి



సిరిసిల్ల, ఫిబ్రవరి 12 : దేవాలయాల నిర్మాణాలకు హిందూ బంధువులందరూ సహకరించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ పిలుపునిచ్చారు. సోమవారం సిరిసిల్లలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాహిత యాత్ర సోమవారం ప్రారంభానికి ముందే ఉదయం పూట సిరిసిల్లలోని మార్కండేయ దేవస్థానానికి వచ్చి జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ%ా% ప్రజలు ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు బ్రతకాలని, ప్రశాంత జీవితం గడపాలని, కష్టాలు తొలగిపోయి సంస్కారవంతమైన జీవితం గడిపేవిధంగా స్వామి ఆశీర్వాదం అందజేయాలని మార్కండేయ స్వామిని వేడుకున్నట్లు బండి సంజయ్ తెలిపారు.. 500 సంవత్సరాల నుంచి ఎదురుచూసిన అయోధ్య బాల రాముడి ఆలయ నిర్మాణంలో దేశవ్యాప్తంగా హిందువులందరూ భాగస్వాములయ్యారని, అలాగే సిరిసిల్ల మార్కండేయ దేవస్థానం నిర్మాణంలో కూడా అందరూ కలిసి మెలిసి సమైక్యంగా భాగస్వాములు కావాలని కోరారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ప్రతిసారి బ్రాహ్మణంగా జరుగుతాయని, ఈసారి కొత్తగా ఆలయ నిర్మాణం చేపట్టినప్పటికీ ఆ స్థాయిలోనే ఉత్సవాలు జరుపుతున్నారన్నారు. దేవస్థానాల నిర్మాణంలో హిందువులందరూ సహకరించి భాగస్వాములు కావాలన్నారు. 500 సంవత్సరాల నుంచి ఎదురుచూసిన అయోధ్య బాల రాముడి ఆలయ నిర్మాణంలో దేశవ్యాప్తంగా హిందువులందరూ భాగస్వాములయ్యారని, అలాగే సిరిసిల్ల మార్కండేయ దేవస్థానం నిర్మాణంలో కూడా అందరూ కలిసి మెలిసి సమైక్యంగా భాగస్వాములు కావాలని కోరారు. సిరిసిల్లలో మార్కండేయ దేవస్థానం శక్తివంతమైన దేవాలయంగా రూపుదిద్దుకోబోతుందని, చుట్టుపక్కల ప్రాంతాల వారందరికీ కూడా మార్కండేయ స్వామి శక్తి వ్యాప్తం కానున్నదన్నారు.

పార్లమెంటు సభ్యుడిగా, హిందువుగా సిరిసిల్ల మార్కండేయ దేవస్థానంకు సహకారం అందిస్తానన్నారు. మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ కార్యదర్శి మండల సత్య, ఉపాధ్యక్షులు డాక్టర్ గాజుల బాలయ్య, పద్మశాలి సంఘం పాలకవర్గంతో పాటు బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడెపు రవీందర్, బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ గూడూరు భాస్కర్, పట్టణ కార్యదర్శి నాగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డబోయిన గోపి, కోడం ఆనందబాబు, మోర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలను ఏపీకి అప్పగించింది కెసిఆరే

కృష్ణా జలాల వినియోగంలో, వాటాలో, హక్కుల గురించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో సోమవారం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. గడచిన పదేండ్లలో సాగునీటి విషయంలో జరిగిన వివరాలను వివరించారు. తెలంగాణ అసెంబ్లి సమావేశాల్లో భాగంగా కృష్ణానది ప్రాజెక్టులు, కేఆర్ఎంబి సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెట్టింది.అంతకుముందు 'కృష్ణా ప్రాజెక్టులపై వాస్తవాలు.. భారాస ప్రభుత్వ తప్పిదాలు' పేరుతో నోట్ విడుదల చేసింది. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో ఆ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించింది. కేసీఆర్ పాలనలో జరిగిన తప్పుడు విధానాలే.. ఇప్పుడు తెలంగాణకు శాపాలయ్యాయని పేర్కొంది. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించే ప్రసక్తే లేదని.. రాష్ట్రానికి దక్కాల్సిన వాటా కోసం కృషి చేస్తామని స్పష్టం చేసింది.అనంతరం ఎమ్మెల్యేలందరికీ వాస్తవాలను తెలియజేసేలా డిజిటల్ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి ఉమ్మడి రాష్ట్రం నుంచీ చోటుచేసుకున్న పరిణామాలను వివరించారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నీటి విషయంలోనూ రాజీపడిందని, ఏపీ జల దోపిడీకి ఉద్దేశపూర్వకంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతి ఇచ్చారని లెక్కలతో సహా వివరించారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో జరిగిన జల దోపిడీని అడ్డుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని చెప్పారు.రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే రోజుకు 8 టీఎంసీల నీటిని ఏపీ తరలిస్తుందని వివరించారు. ఆ లిఫ్ట్ టెండర్లు పూర్తయ్యాకే కేసీఆర్ కేంద్రానికి లేఖ రాశారని, పరోక్షంగా సహకరించారని పేర్కొన్నారు. కావాలనే కెసిఆర్ అపెక్స్ కౌన్సిల్ భేటీకి హాజరుకాలేదన్నారు. సమావేశానికి వెళ్లి అభ్యంతరం తెలిపితే రాయలసీమ లిఫ్ట్ ఆగేదన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని భారాస ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. 2013లోనే ప్రాజెక్టు మొదలైనా, ఇప్పటికీ పనులు పూర్తిచేయలేదని వివరించారు..

## బలపరీక్ష నెగ్గిన నితీశ్!

మోదీ గ్యారెంటీ ఇవ్వగలరా? అని ప్రశ్నించారు. బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడం కూడా బీజేపీ-జేడీయూ డీల్‌లో భాగమేనని ఆరోపించారు. తేజస్వి ప్రసంగం తర్వాత ఆర్జేడీ, కాంగ్రెస్, లెఫ్ట్ ఫ్రంట్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. సభలో విశ్వాస పరీక్షకు ముందు స్పీకర్ అవధ్ బిహారీ చౌధరిపై అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఆయన ఆర్జేడీ సభ్యుడు. చౌధరికి వ్యతిరేకంగా 125 మంది సభ్యులు ఓటేయడంతో ఆయన్ను స్పీకర్‌గా తొలగించారు. అనంతరం జరిగిన బలపరీక్షలో నితీశ్ ప్రభుత్వానికి అనుకూలంగా 130 ఓట్లు లభించాయి. మొత్తం 243 మంది సభ్యులున్న శాసనసభలో మెజారిటీ మార్కు 122 కాగా.. ఆర్జేడీ, కాంగ్రెస్, లెఫ్ట్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేయడంతో జేడీయూ-బీజేపీ సర్కారుకు 130-0 ఓట్లు దక్కాయి. ఇందులో ఆర్జేడీకి చెందిన ముగ్గురు సభ్యుల ఓట్లు కూడా ఉండడం విశేషం.

## అసెంబ్లీకి రాని కెసిఆర్ నల్గొండకు ఎలా వెళ్తారు

అసెంబ్లీకి రాని వ్యక్తి మంగళవారం నల్గొండలో వెళ్తావా అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చించి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపాలని కోరితే ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని విమర్శించారు . అసెంబ్లీకి రాని వ్యక్తి రేపు బహిరంగ సభకు వెళ్తారా అంటూ నిలదీశారు. బీఆర్ఎస్ ఈఎన్సీ మురళీధరరావు బిఆర్ఎస్ కు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. పదవీ విరమణ చేసినా పదేళ్లపాటు బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని కొనసాగించారని విమర్శించారు. కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా హరీశ్ రావు సభను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో చాలా మంది బీఆర్ఎస్ ఏజెంట్లు ఉన్నారని%ా% వారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈఎన్సీ మురళీధరరావు చేత బీఆర్ఎస్ తమకు అనుకూలంగా మాట్లాడించిందని ఆయన ఆరోపించారు. రిటైర్ అయినప్పటికీ ఆయనను పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిందని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్?లో రేయింబవళ్లు పనులు జరుగుతుంటే గత ప్రభుత్వం ప్రశ్నించలేదని అడిగారు. శ్రీశైలంలో ఫ్లడ్?లైట్లు పెట్టి మరీ పనులు చేసిందని తెలిపారు. గోదావరి జలాలు, శ్రీశైలంలో మన భూభాగాలున్నాయని వాటి కోసం ఒప్పందాలు చేసుకున్నాం అనడం అర్థరహితం అన్నారు. తెలంగాణ నీళ్ల కోసమే పుట్టిందని, వాటి కోసమే పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. కనీసం ఇప్పుడైనా ఆ నీటిని సమర్థవంతంగా వాడుకోవడానికి ప్రయత్నం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగుతుంటే గతంలో జరిగినవి మళ్లీ గుర్తు చేసుకుని రాష్ట్రానికి అన్యాయం చేయకూడదని కోరారు.

## బాలకృష్ణ ఆస్తుల రిజిస్ట్రేషన్ నిలిపేయండి

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 12 : హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్, మెట్రో రైల్ చీఫ్ జనరల్ నేనేజర్ శివ బాలకృష్ణ అక్రమాస్తుల కేసులో సీఆర్‌పీసీ 91 సెక్షన్ ప్రకారం ఆయన ఆస్తుల వివరాలు సమర్పించాలని, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్ 1988 ప్రకారం సదరు భూముల రిజిస్ట్రేషన్‌ను నిలిపేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌ను ఏసీబీ కోరింది. ఈ మేరకు ఈ నెల 9న కలెక్టర్ హన్మంతు కే జెండగేకు ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఈశ్వర్‌రావు లేఖ రాశారు. ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్-1988 ప్రకారం శివ బాలకృష్ణపై అక్రమాస్తుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు.

శివ బాలకృష్ణతోపాటు ఆయన కుటుంబసభ్యుల పేరుతో భూములు కొన్నారని తెలిపారు. వలిగొండ మండలం నర్సాపూర్‌లో ఎస్ హరిప్రసాద్ పేరున 8 ఎకరాలు, ఎస్ రఘుదేవిపై 11.03 ఎకరాలు, వలిగొండ మండలంలోని చిత్తాపూర్‌లో ఎస్ పద్మావతి పేరున 3.31 ఎకరాలు, బీబీనగర్ మండలంలోని చిన్నరావులపల్లిలో ఎస్ అరుణ పేరు న 0.20 ఎకరాలు, మోత్కూరు మండలం పాలడుగులో వివిధ సర్వే నంబర్లలో ఎస్ నవీన్ పేరున 27.8 1/2 ఎకరాలు, వలిగొండ మండలంలోని రెడ్లరేపాడులో వివిధ సర్వే నంబర్లలో శివకుమార్ పేరున 14.85 ఎకరాల భూములు ఉన్నాయని వివరించారు. తాము పొందుపరిచిన 22 మందికి సంబంధించిన ధరణి పోర్టల్, ఇతర ఆఫీస్ రికార్డుల్లో ఎలాం టి ఆస్తులు రిజిస్టర్ అయినా వాటిని సైతం రిజిస్ట్రేషన్లు జరగకుండా ఫ్రీజ్ చేయాలని సూచించారు.

## పోలీసు ఉద్యోగాల భర్తీ..

ఏజీ రంజిత్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రెవెన్యూ జిల్లాల జనాభా ప్రాతిపదికన టీఎస్ఎస్పీ పోస్టులు కేటాయిస్తే గ్రామీణ యువతకు అన్యాయం జరుగుతుందనే ఆందోళనలు ఉన్నాయి. కటాఫ్ మార్కు వ్యత్యాసంతో రాజధాని ప్రాంతానికే ఎక్కువగా ఉద్యోగాలు దక్కుతాయనే ఆందోళనలు నెలకొన్నాయి. అయితే టీఎస్ఎస్పీ రాష్ట్రస్థాయి పోస్టులు కాబట్టి కటాఫ్ మార్కులు రాష్ట్రస్థాయిలోనే పరిగణించాలనే డిమాండ్లు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో టీఎస్ఎస్పీ నియామకంలో జీవో నెంబర్ 46ని మినహాయించాలనే విజ్ఞప్తులు ఉన్నాయి.కొత్త జిల్లాల మేరకు ఉద్యోగుల భర్తీ జరగాలని రాష్ట్రపతి ఉత్తర్వులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీడీసీ అంశం తెరమీదికి వచ్చింది. టీఎస్ఎస్పీ బెటాలియన్లు అన్ని జిల్లాల్లో లేకపోవడంతో పక్కపక్కనే ఉన్న మూడు నాలుగు జిల్లాలను కలుపుతూ సీడీసీ కేడర్‌ను నిర్ణయించారు. ఈ ప్రాతిపదికన పోస్టులను కేటాయించేందుకు నాటి ప్రభుత్వం జీవో నెంబర్ 46ను జారీ చేసింది.

కానీ రెవెన్యూ జిల్లాల వారీగా జనాభాను పరిగణలోకి తీసుకొని పోస్టులను భర్తీ చేస్తుండడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. జనాభా ప్రాతిపదికన పోస్టులను కేటాయిస్తే గ్రామీణ జిల్లాలకు తక్కువ పోస్టులు రావడంతో పాటు%ా% అలాగే కటాఫ్ మార్కులు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉంటాయి. అప్పుడు ఎక్కువ మార్కులు సాధించినా ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం కోల్పోయే వారు ఉంటారని పలువురు అభ్యర్థులు అభ్యంతరం చెబుతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో ఎక్కువగా పోస్టులు ఉండడమే కాకుండా%ా% తక్కువ మార్కులు వచ్చినా ఉద్యోగం వచ్చే అవకాశాలు ఉంటాయి. దీంతో గ్రామీణ అభ్యర్థులకు నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయి.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ

మల్టీజోన్-1 పూర్తిస్థాయి అదనపు ఐజీగానూ బాధ్యతలు ఆయన ఇచ్చింది. రాచకొండ సీపీగా తరుణ్‌జోషికి బాధ్యతలు అప్పగించింది.రామగుండం సీపీగా శ్రీనివాసులు, జోగులాంబ జోన్ డీఐజీగా ఎల్ఎస్ చౌహాన్, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా జోయల్ డేవిస్, సీఐడీ డీఐజీగా నారాయణ్ నాయక్, టీఎస్ఆర్టీసీ విజిలెన్స్ ఎస్పీగా కే అపూర్వ రావ్, సౌత్‌వెస్ట్ జోన్ డీసీపీగా డీ ఉదయ్‌కుమార్, ఈస్ట్‌జోన్ డీసీపీగా ఆర్ గిరిధర్ నియామకమయ్యారు. ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డెప్యూటీ డైరెక్టర్‌గా డీ మురళీధర్, టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సాధన రశ్మి పెరుమాల్‌ను బదిలీ చేసింది. బీ నవీన్‌కుమార్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆదేశించింది.

## సీఎం రేవంత్ రెడ్డితో షర్మిల భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12**

సీఎం రేవంత్ రెడ్డితో ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఇవాళ సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు.కాగా, వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి సీఎం రేవంత్ రెడ్డిని కలవడం గమనార్హం. ఇరువురి మధ్య తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.. కృష్ణా జలాల అంశంపైన కూడా చర్చించినట్లు బావిస్తున్నారు.రెండు రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికల హడావుడి ప్రారంభమైన వేళ వీరిద్దరు భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకున్నది

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-10వ తరగతి విద్యార్థులకు ప్రతి రోజు ప్రత్యేక తరగతుల సమయంలో స్నాక్స్ అందించాలి
-పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత పెరిగే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు
-సిబ్బంది ఒత్తిడికి గురికాకుండా విధులు నిర్వహించాలి
-సమీకృత జిల్లా కలెక్టరెట్ లో పనిచేసే ప్రభుత్వ సిబ్బంది హెల్త్ ప్రోఫైల్ రూపకల్పనకు చర్యలు
-సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -12 అక్షరం న్యూస్**

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ధర్మారం మండలం బొమ్మ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన గౌరీ భూదేవి కుటుంబం సర్వే నెంబర్ 679/1 లో గల తమ భూమి లో పంటను చెడగొట్టి ఆక్రమించి ఇతర పంట వేసుకున్నారని, మాకు నష్టపరిహారం ఇప్పిస్తూ వారిపై కఠిన చర్యలుతీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఏసీపీకి రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం 18వ వార్డుకు చెందిన ఈ.మమత తనకు సదరం సర్టిఫికెట్ 77 శాతం వైకల్యంతో ఉందని, తనకు వస్తున్న వితంతు పెన్షన్ను మార్పు చేసి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.రామగుండం చైతన్యపురి కాలనీకి చెందిన ఏ.శ్వేత తనకు ఔట్సోర్సింగ్ స్వీపర్ గా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ,లి 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాల సాధన దిశగా జిల్లాలో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, ఆ సమయంలో విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన స్నాక్స్ అందిస్తున్నామని అన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి కనీసం అరగంట సమయం ముందు తప్పనిసరిగా ప్రతి రోజు విద్యార్థులు ఆడుకునే విధంగా చూడాలని, క్రీడా సామాగ్రి లేని పాఠశాల వివరాలు అందిస్తే వాటికి కనీస క్రీడా సామాగ్రి అందిస్తామని అన్నారు. పాఠశాలలను బుధవారం జిల్లా అధికారులు సందర్శించే సమయంలో వీటిని ప్రత్యేకంగా గమనించి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి జిల్లా అధికారికి కొంత మంది 10వ తరగతి విద్యార్థులను కేటాయించడం జరుగుతుందని, వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న అంశంపై వివరాలు అడిగి తెలుసుకోవాలని, ప్రతి రోజు వేకప్ కాల్స్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, ఇంటి దగ్గర పిల్లలు చదివేందుకు కల్పించాల్సిన వాతావరణంపై సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం ద్వారా పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత పెరుగుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనానికి తప్పనిసరిగా బియ్యం పాఠశాల వద్దకు చేరేలా చర్యలు తీసుకున్నామని, పాఠశాల వద్ద రైస్ డెలివరీ స్వీకరించేవారు రైస్ నాణ్యత, బరువు పై తప్పనిసరిగా సర్టిఫికెట్ అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత కాలంలో ఒత్తిడి వల్ల అనేక మంది మృతి చెందుతున్నారని, జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ఒత్తిడికి గురికాకుండా విధులు నిర్వహించాలని, మన ఆరోగ్యానికి సైతం ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరెట్ లో పనిచేసే జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది హెల్త్ ప్రోఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన వసతులను కల్పించడం జరుగుతుందని, త్వరలో న్యూట్రిషన్ తో సైతం మనం తీసుకుంటున్న ఆహారంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

- జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య
- ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్:**

మార్కండేయ వంశీయులైన పద్మశాలీలందరు ఐక్యతగా ఉంటూ, అన్ని రంగాలలో రాణించాలని జిల్లాఅధ్యక్షులు కొలిపాక సారయ్య అన్నారు..సోమవారం పద్మశాలీయుల ఆరాధ్యదైవం మార్కండేయ జయంతి సందర్భంగా గణతంత్ర దినోత్సవము వేడుకలలో ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సన్మానం పొందిన మరియు విశిష్ట సేవలకు ప్రశంసాపత్రాలను అందుకున్న పలు శాఖలు, సంస్థలో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులను తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయకాలనిలోని ఆడెపు శారద నిలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఆర్జీ3 ఓసి1 సి.హెచ్.పిలో కన్వేయరు ఆపరేటరుగా పనిచేస్తూ ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై ఆర్జీ3 జనరల్ మేనేజరు చే సన్మానించబడిన ఈగ చంద్రయ్య-మల్లేశ్వరి దంపతులను, అలాగే తమ శాఖలో విశిష్ట సేవలకు పాలనాధికారిచే ప్రశంసాపత్రాలు పొందిన పోలీస్ శాఖ ఏఎస్సై ఆడెపు శారద-సతీష్ దంపతులు, రామగుండం యన్టీపీసి సంస్థ సబ్ ఇంజనీరు కొలిపాక నగేష్, సబ్ ఆఫీసరు బండి శ్రీనివాస్, టిఎస్ ఆర్టీసి గోదావరిఖని డిపో బస్సు డ్రైవరు బండి శ్రీనివాస్, యన్టీపీసీలో పనిచేసి పదవి విరమణ పొందిన ప్రాథమిక సభ్యులు తాటికొండ శంకర్ గార్లను చేనేత ఖాదీ కండువా కప్పి, మార్కండేయ దైవం ఫోటో జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అధ్యక్షులు సారయ్య మాట్లాడుతూ మార్కండేయ వంశీయులైన పద్మశాలీలందరు ఐక్యతగా ఉంటూ, అన్ని రంగాలలో రాణించాలని, వందలు, వేలసంఖ్యలో పనిచేస్తున్న సంస్థ/శాఖలలో అత్యుత్తమ సేవలందించి మన పద్మశాలీయులు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికవ్వడం గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, ఆడెపు శారద, సహాయకార్యదర్శి కన్నం తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరి గుడిమల్ల సత్యనారాయణ, తాటిపాముల దత్తాద్రి, బొద్దుల శ్రీనివాస్, కార్యవర్గసభ్యులు బండి శ్రీనివాస్, గట్టు రమేష్, ప్రాథమిక సభ్యులు తాటికొండ శంకర్, శివ, రామకృష్ణ, కేయస్ వాసు, స్వప్న, దీప్తీ, రిషిత, తదీతరులు పాల్గొన్నారు.

## జిఎం ఆఫీసులోని అన్ని డిపార్ట్మెంట్లను తనిఖీ చేసిన ఆర్జీ1 జిఎం చింతల శ్రీనివాస్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:**

ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాస్ జిఎం ఆఫీస్ బిల్డింగ్ లోని అన్ని డిపార్ట్ మెంట్ లను సోమవారం ఆకస్మిక తనిఖి నిర్వహించారు.డిపార్ట్ మెంట్ లలో పని చేయుచున్న ఉద్యోగులతో స్వయంగా మాట్లాడి వారి వారి డిపార్ట్ మెంట్ లలో నిర్వహిస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్బంగా జిఎం మాట్లాడుతూ డిపార్ట్మెంట్ లలో విదులు సక్రమంగా నిర్వహించాలని,సమయ పాలన తప్పని సరిగా పాటించాలని సూచించారు.డిపార్ట్ మెంట్ లలో పనులను పెండింగ్ లేకుండా వేగంగా నిర్వహించాలని,సరైన సమయంలో వారికి కేటాయించిన పనులను పూర్తి చెయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా క్రమ శిక్షణ, అకింత భావంతో పని చేయాలని, అందరు కలిసి సమిష్టిగా వారి విధులు నిర్వహించినట్లైతే కంపెని నిర్ధేశించిన లక్ష్యసాధనలో మనం కుడా భాగస్వాములము అవుతామన్నారు. భూగర్బ,ఉపరితల గనులతో పాటు,డిపార్ట్ మెంట్ లు కూడా సమిష్టిగా పని చేసినట్లయితే మనం నిర్ధేశించిన లక్ష్యాలను సులువుగా సాదించుకోగలమని అన్నారు.

గత వారం రోజులుగా అన్ని గనులలో "మల్టి డిపార్ట్ మెంటల్"సమావేశం నిర్వహించుకోవటం జరిగిందని దిని ద్వారా మన సంస్థ,మన గని,మన బాధ్యతలను ప్రతి ఒక్క ఉద్యోగికి అర్థమయ్యే విధంగా ప్రొజెక్టర్ ద్వారా వివరించామని, అదే విధంగా మన డిపార్ట్ మెంట్ లలో కుడా సమిష్టిగా విదులను కచ్చితత్వంతో నిర్వహించుకోవాలని సూచించారు.జిఎంతో పాటు అధికారులు ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, ఏజీ.ఎం ఐ.ఈ.డి ఆంజనేయులు,ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,సీనియర్ పి.ఓ బంగారు సారంగాపాణి ఉన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్టియుసి నాయకులు ఉయ్యాల

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 13 అక్షరం న్యూస్:**

సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ ని సోమవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సీ అండ్ ఎం డి గా ఎన్నికైన సందర్భంగా ఐ ఎన్ టి యు సి ఆర్జీ- 3 ఓసిపి టు పిట్ సెక్రటరీ ఉయ్యాల కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.. రానున్న కాలంలో సింగరేణి ని అభివృద్ధి పథంలో నడిపించి కొత్త బొగ్గు బావి గనులు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు....



## 40 కోట్ల 33 లక్షల విలువ గల 431 ఉపాధి హామీ పనులు మంజూరు

ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు



**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -12 అక్షరం న్యూస్**

జిల్లాలో 40 కోట్ల 33 లక్షల విలువ గల 431 జాతీయ ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని ఈఈపంచాయతీ రాజ్ గిరిష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు వేసేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 40 కోట్ల 33 లక్షల అంచనా వ్యయంతో 431 సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని తెలిపారు. మంథని మండలంలో 8 కోట్ల 17 లక్షల విలువ గల 88 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, కమాన్ పూర్ మండలంలో 2 కోట్ల 1 లక్ష విలువ గల 30 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రామగిరి మండలంలో 4 కోట్ల 98 లక్షల విలువ గల 51 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, మంథని ముత్తారం మండలంలో 6 కోట్ల 55 లక్షల విలువ గల 65 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అంతర్గాం మండలంలో 2 కోట్ల 63 లక్షల విలువ గల 12 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, పాలకుర్తి మండలంలో 3 కోట్ల 79 లక్షల విలువ గల 24 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ధర్మారం మండలంలో 2 కోట్ల 60 లక్షల విలువ గల 24 సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు తెలిపారు.పెద్దపల్లి మండలంలో 2 కోట్ల 25 లక్షల విలువ గల 31 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, జూలపల్లి మండలంలో 95 లక్షల విలువ గల 16 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, సుల్తానాబాద్ మండలంలో కోటి 85 లక్షల విలువ గల 29 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఓదెల మండలంలో కోటి 85 లక్షల విలువ గల 21 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, శ్రీరాంపూర్ మండలంలో కోటి 50 లక్షల విలువ గల 24 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఎలిగేడు మండలంలో కోటి 20 లక్షల విలువ గల 16 సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు ఈఈ పంచాయతీరాజ్ గిరిష్ బాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 13 అక్షరం న్యూస్ :**

రామగిరి మండలం రత్నాపూర్ రాంనగర్ లో సోమవారం భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి బ్రదర్ వెంకటేశం మనవడు ధార్విక్ మొదటి పుట్టినరోజు సందర్భంగా స్వామి వారి మనవని చేతుల మీదగా పేదలకు 20 మందికి బిర్యాని ప్యాకెట్స్ పంపిణీ చేశారు. తమ మనవని పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు ఒక పూట అన్నం పెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ధార్విక్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆశీర్వదించారు.



## పెద్దపల్లి పట్టణంలోని గీతకార్మికులకు కులవృత్తి కార్డుల పంపిణీ



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్**

గౌడసంఘం అధ్యక్షులు కోట సమ్మయ్య గౌడ్ కల్లు గీత వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు గీత కులవృత్తి కార్డులు దోహదపడుతాయని గౌడ సంఘం అధ్యక్షులు కోట సమ్మయ్య గౌడ్ అన్నారు గీత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న పెద్దపల్లి పట్టణానికి చెందిన 15 మంది గీత కార్మికులకు కుల వృత్తి కార్డులను ఆదివారం గౌడసంఘం అధ్యక్షులు కోట సమ్మయ్య గౌడ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ గీత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న గీతా కార్మికులకు కులవృత్తి కార్డులు తప్పకుండా కల్గి ఉండాలని గుర్తింపు కార్డు ద్వారానే గీత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు ఇతర ప్రాంతాలకు చెందిన గీత కార్మికులు గీత కులవృత్తి కార్డులు పొందనట్లయితే సమీప గౌడ సంఘం అధ్యక్షుని తీర్మాన పత్రంతో ఎక్సైజ్ శాఖ అధికారులను సంప్రదిస్తే గీతా కులవృత్తి కార్డు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు పెద్దపల్లి పట్టణానికి చెందిన గీతాకార్మికులు ఎవరైనా కార్డులు పొందనట్లయితే వారి స్థిరనివాసము ఆదార్ కార్డు పత్రాలతో తనను సంప్రదించాలని కార్డు పొందని గీతా కార్మికులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్ తిర్రి తిరుపతి భూషనవేని వేణు గౌడ్ గంగాదరి అంజయ్య తిర్రి రాజూ భూషన వేణి వెంకటేశం తిర్రి సుదాకర్ గౌడ్ బొబ్బిలి రాజమౌళి గౌడ్ తిర్రి సుదాకర్ గౌడ్ తిర్రి శంకర్ గౌడ్ తిర్రి నాగేష్ గౌడ్ తిర్రి రఘు గౌడ్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## చలో చలో అయోధ్య పోదాం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్:**

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రామ ఆలయంలో సోమవారం బిజెపి శ్రేణులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రామాలయం నుండి మొదలుకొని అంబేద్కర్ విగ్రహం వరకు జై శ్రీరామ్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించి రామగుండం రైల్వే స్టేషన్ కు బయలుదేరి అయోధ్యలోని భవ్య రామ దర్శనానికి స్పెషల్ ట్రైన్ కు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, తోట శ్రీధర్, పోగుల శ్రీనివాస్, ఆకాష్, చిర్లంచ తిరుపతి, సముద్రాల శ్రీనివాస్, కృష్ణ గోపగోనిరమేష్, డా"కుమార్ తాతసది, రాజేష్, దిలీప్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా హెచ్.డీ.ఎఫ్.సీ మేనేజర్ పెళ్లిరోజు వేడుకలు...!

-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 12 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ హెచ్. డీ.ఎఫ్.సీ బ్యాంక్ మేనేజర్ కదారి మల్లేష్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మై వేములవాడ ట్రస్టు ఆధ్వర్యంలో పేదల, అన్నార్తుల మధ్య కేక్ కట్ చేయించి తదుపరి వారి చేతుల మీదుగా అన్నార్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.హెచ్.డీ.ఎఫ్.మేనేజర్ కదారి మల్లేష్ మాట్లాడుతూ, ట్రస్టు ద్వారా గత కోవిడ్ సమయం నుండి క్రమము తప్పక ఈరోజు వరకు కూడా అన్నార్తులకు, పేదలకు అన్నదానం, సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యలను,ట్రస్టుకు సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ట్రస్టుద్వారా మా పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పొలాస రాజేందర్, తోట రాజు, చల్లా సత్తయ్య, పసూల శ్రీనివాస్, బీవీరగొని ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బ్రాంచ్ చాప్టర్ అడ్వైజర్ అవార్డు అందుకున్న మూల రాము



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):**

సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈఈఈ బ్రాంచ్ అడ్వైజర్ గా పనిచేస్తున్న మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన మూల రాము ఉత్తమ బ్రాంచ్ చాప్టర్ అడ్వైజర్ అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన ఆన్యువల్ జనరల్ మీటింగ్ లో ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్ ఔట్ స్టాండింగ్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ అడ్వైజర్ అవార్డును ప్రధానం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న 169 ఇంజనీరింగ్ కళాశాలలోని ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, విశిష్ట సేవలు అందించినందుకు గాను ఈ అవార్డును అందించారు. ఈ సందర్భంగా మూల రాము ని కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. రాజశ్రీ రెడ్డి అభినందించారు.

# ఇకనుండి ప్లాస్టిక్ బాటిల్స్ & క్యాన్లలో పెట్రోల్ పోసుడు బంద్...!

## ప్రతి పెట్రోల్ బంక్ వద్ద హై రిజల్యూషన్ కలిగిన సిసి టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 12 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో ఉన్న పెట్రోల్ బంక్ యజమానులు, నిర్వహకులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ .
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...పలు సందర్భాల్లో ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ కొనుక్కొని కొంతమంది నేరస్తులు పలురకాల నేరాలకు పాల్పడుతున్నారని, జిల్లాలో గల పెట్రోల్ బంక్ యజమానులు ఎవరు కూడా పెట్రోలియం యాక్ట్ 2002 ప్రకారం పెట్రోల్ ను ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్ లలో పోయావద్దని సూచించారు.ఎవరైనా పై చట్టాన్ని ఉల్లంగించి, బాటల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ పోసినట్లైతే అట్టి పెట్రోల్ బంక్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పెట్రోల్ బంక్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.పెట్రోల్ బంక్ లకు నిత్యం వాహనదారులు పెట్రోల్ నిమిత్తం ఎక్కువ సంఖ్యలో వస్తుంటారని అందువలన పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ కింద జిల్లాలో ఉన్న ప్రతి పెట్రోల్ బంక్ లలో హై రెజల్యూషన్, నైట్ విజన్ కలిగిన సి.సి.టి.వి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నేరాలను నియత్రించవచ్చని,నేరస్తులను,ఏదైనా ప్రమాదాలు, సంఘటనలు జరిగినా త్వరగా గుర్తించవచ్చన్నారు.పెట్రోల్ బంక్ లలో ఫైర్ సేఫ్టీ కి సంబంధించిన నిబంధనలు తప్పకుండా పాటించాలి.సబ్ డివిసినల్ అధికారులు, ఇన్స్పెక్టర్ లు,ఎస్.ఐ లు ప్రతి మూడు నెలలకొకసరి తనిఖీలు నిర్వహిస్తారని పై నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలనే నిబంధనలను కఠినతరం చేయడానికి నో హెల్మెట్ నో పెట్రోల్ నినాదంతో జిల్లా పోలీస్ శాఖ ముందస్తుగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతమన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు బంకులో పనిచేసే సిబ్బందితో సమావేశమై హెల్మెట్ లేకుండా పెట్రోల్ కోసం వచ్చిన వాహనదారులకు హెల్మెట్ లేనిదే పెట్రోల్ పోయారాదని ప్రతి వాహనదారుడుకి అవగాహన కల్పించాలన్నారు.రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీ లో భాగంగా జిల్లా ప్రధాన రహదారుల వెంబడి ఉన్న పెట్రోల్ బంక్ లలో పని చేసే సిబ్బంది కి మొదటి దశలో సి పి ఆర్, ప్రథమ చికిత్స పై శిక్షణ ఇవ్వడం జరిగిందని,రెండవ దశలో లో మళ్ళీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, తద్వారా రహదారుల వెంబడి ప్రమాదాలు జరిగిన సమయాల్లో ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువ ఉంటాయని అన్నారు.ఎస్పీ వెంబడి డిఎస్పీ లు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి, టౌన్ సి.ఐ రఘుపతి,జిల్లాలోని పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో 50 కేజీల బియ్యం , 20,000/- రూపాయల ఆర్థిక సహాయం.



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్ /**
మండలంలోని నాజితండాకు చెందిన బానోత్ భద్రు నాయక్. తేది బుధవారం రోజున అనారోగ్యంతో మరణించడం జరిగింది. దాన సంస్కారానికి డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని అన్వర్ ద్వారా తెలుసుకున్న రాగంపేట గ్రామం , ఖానాపురం మండలం , వరంగల్ జిల్లాకు చెందిన బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) ఆధ్వర్యంలో తన వాట్సప్ సోషల్ మీడియా ద్వారా " బానోత్ భద్రు నాయక్ కుటుంబానికి " మీ వంతుగా సహాయం చేయాలని కోరడంతో వరంగల్ పోలీస్ అధికారులు,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు , రక్తదాతలు, దాతల సహకారంతో సేకరించిన 50 కేజీల బియ్యం , 20,000 /- రూపాయల అమౌంటును బానోత్ భద్రు నాయక్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నగేష్ , గుగులోతు బాలు నాయక్ , షేక్ ఫరీద్ పాషా , షేక్ అన్వర్ పాషా , రాజ్ కుమార్ , కొత్తకొండ అరుణ్ కుమార్ , తూనం రాము , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , సృజన , శిరీష , శైలజ , శ్రీనివాస్ , వేనం ప్రవీణ్ కుమార్ , ప్రశాంత్ , విజయ్ , రమేష్ , రాజు , సత్యనారాయణ , చంద్రశేఖర్ , వేణు , లక్ష్మణ్ రావు , నరేష్ , రవీందర్ , ప్రదీప్ , రాకేష్ , బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , శ్రీకాంత్ , హరీష్ , శ్రీధర్ , రాజశేఖర్ , అశోక్ గార్లు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

### - పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పేదలకు పండ్లు పంపిణి..



**జఫర్ గడ్, ఫిబ్రవరి12, అక్షరంన్యూస్ :**
పద్మశాలి కులస్తుల ఇష్ట దైవమైన శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు సోమవారం జఫర్ గడ్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా పద్మశాలీ భవన్ లో శ్రీ భక్త మార్కండేయ చిత్ర పటానికి సంఘం ప్రతినిధులు, పద్మశాలి కులస్తులు పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు.అదేవిదంగా పిల్లా పాపలతో మము సల్లంగా చూడాలని, ప్రజలంతా సుభిక్షంగా జీవించేలా కరుణించాలని వేడుకున్నారు. భక్త భజన మండలి ఆధ్వర్యంలో శివుడు, మార్కండేయుని కీర్తిస్తూ భజన కీర్తనలు ఆలపించారు. అనంతరం నీరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మామిడాల సోమనారాయణ, టౌన్ అధ్యక్షుడు బైరి వెంకటేశ్వర్లు,పద్మశాలి, అనుబంధ సంఘాల జిల్లా మండల ప్రతినిధులు కన్న సోమశేఖర్,ఈరబత్తిని అంజయ్య,బైరి సోమన్న, ఉపేందర్,కృష్ణ, అంజయ్య, సోమయ్య, సత్యనారాయణ, గుర్రపు సతీష్, మంగళంపల్లి అంజయ్య, కోమటి ప్రభాకర్, దామోదర్ ,రమేష్,పాము నరసింహారాములు, గాజుల శ్రీనివాస్, యూత్ జిల్లా, మండల కార్యదర్శులు చిలుక మారి అశోక్, ఈరబత్తిని విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోరుగర్జన సభకు ఛలో నల్లగొండ..!

### రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 12 అక్షరం ప్రతినిధి**
శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ పిలుపు మేరకు శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులకు, నాయకులకు, కార్యకర్తలకు, వార్డ్ మెంబర్లకు, ఏరియా కమిటీ ప్రతినిధులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయభిలాషులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (కెఆర్ఎంబి) కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో మంగళవారం 13-02-2024 మధ్యాహ్నం 02:00 గంటలకు నల్లగొండ లో పోరుగర్జన సభ నిర్వహించబడును, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని భారీ బహిరంగసభను విజయవంతం చేయగలరని తెలిపారు.

## ఉద్యమ కళాకారులకు ఘన సన్మాన సత్కారము....!



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఫిబ్రవరి - 12 (అక్షరం న్యూస్):**
తెలంగాణ ఉద్యమ వీరుల యూట్యూబ్ హైదరాబాద్ వారు తెలంగాణరాష్ట్రమంతటా వారి ఇంటర్వ్యూలు చేసే భాగంగా నేరెళ్ల తిరుమల గౌడ్, బొజ్జ కనకయ్య, యెల్ల పోశెట్టి, మరియు నూగురి ప్రకాశం రిటైర్డ్ఎస్.ఆర్.ఆర్.డి. ని వేములవాడలో సన్మానించి వారితో తెలంగాణ ఉద్యమ వివరాలను గత ప్రభుత్వంలో వారి ఉద్యమాన్ని గుర్తించకుండా నిరాదరణకు గురిచేసిన వైనాన్ని రికార్డు చేయనైనది. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఉద్యమకారులకి సముచితస్థానం మరియు గౌరవం ఇవ్వకుండా తెలంగాణ వ్యతిరేక శక్తులను కూడగట్టి నిర్బంధాలకు గురిచేసిన వైనంను వారి ఛానల్ ద్వారా తెలుపునైనది. తెలంగాణ ఉద్యమకారులను సన్మానించినం దులకు తెలంగాణ ఉద్యమ వీరుల యూట్యూబ్ ఛానల్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపునైనది.

## ఫిబ్రవరి 16న జరుగు దేశ వ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయండి

### రైతు, కార్మిక సంఘాల నాయకుల పిలుపు.



వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్ / నర్సంపేట లోని ఎం సి పి ఐ యు కార్యాలయంలో రైతు సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్న కేశవులు అద్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న రైతు, కార్మిక సంఘాల నాయకులు పంజాల రమేష్, బుక్యా సమ్మయ్య, గోనె యువరాజ్, ఎలకంటి రాజేందర్, నగెల్లి కొమురయ్య మాట్లాడుతు నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయక పోగా దేశ సంపదను కారుచౌకగా కార్పొరేట్ మిత్రులైన అధాని, అంబానీ లకు అప్పచెప్పాడని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ అమ్మకానికి పెట్టి చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించకుండా దేశం లో నిరుద్యోగాన్ని పెంచాడని, దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బ తీశాడని అన్నారు. రైతు పండించిన పంటకు పార్లమెంటులో మద్దతు ధరల చట్టం తెస్తానని వ్రాతపూర్వక హామి ఇచ్చి రెండున్నర సంత్సరాలు కావస్తున్నప్పటికి చట్టం ఊషే లేదని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి వినాశకరమైన నాలుగు కార్మిక కోడులను తీసుకు వచ్చాడని, ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి గ్రామీణ పేదల జీవితాలను ఆగం చేశాడని ఈ విధానాల వల్ల వస్తున్న ప్రజా వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికి మత విద్వేషాలు రెచ్చగొడుతున్నాడని, ఈ ఏప్రిల్, మే నెలల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి అధికారం లోకి రావడానికి మత రాజకీయాలకు మోడి నాయకత్వం లోని బీజేపీ ప్రభుత్వం తెరలేపిందిఅని, ఈ మోడి వినాశకర విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందులో రైతులు, కార్మికులు, వ్యసాయ కూలీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కే.రవి, అనంతగిరి రవి, ఎండీ మసుక్, గోవర్ధన చారి, సదానందం, బీమగని మల్లయ్య, సాంబయ్య, రాజు, కుమార స్వామి,నర్షిమరములు గణేష్, జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేడిగడ్డకు సీఎం,మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.

### బస్‌లలో మెడిగడ్డకు వెళ్లనున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:**
నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ప్రారంభం కాగానే 10.15 వరకు అసెంబ్లీలో పాల్గొన్న అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి మేడిగడ్డ వెళ్లనున్నారు.అసెంబ్లీ నుంచి బస్ లలో నేరుగా మెడిగడ్డ కు వెళ్లనున్న ప్రజా ప్రతినిధులు.3 గంటల వరకు కాళేశ్వరం చేరుకోనున్న ప్రజా ప్రతినిధుల బృందం.
2 గంటల పాటు సైట్ విజిట్,అక్కడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్.5 గంటలకు తిరిగి హైదరాబాద్ కు బయలుదేరానున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం.

## మృత దేహాలకి పూలమాలవేసి నివాళి అర్పించినకాంగ్రెస్ పార్టీ నాయకులు



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్/**
నర్సంపేట మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన లికీ!!శే!! బూర రాధిక, 11వ వార్డుకు చెందిన లికీ!!శే!! డౌలాగర్ గోపీనాథ్,19వ వార్డుకు చెందిన లిలికీ!!శే!! గుజ్జుల వెంకటేష్ లి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాలకి పూలమాల లు వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ములకల సాంబయ్య, కాట ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, దూడెలా సాంబయ్య, గిరిగాని రమేష్, కాట రఘు, లక్కాసు రమేష్, ముత్తినేని వెంకన్న, జన్ను మురళి, పెరం బాబురావు, పెద్దపెల్లి శీను, బిట్ల మనోహర్, టాక రాజు, కొల్లూరి రాజు, ప్రవీణ్ చారి, దేశీ సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు

## కాలనీలలో మౌలిక వసతులకు పరిష్కారం చేస్తా...

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 12 అక్షరం ప్రతినిధి**
శేరిలింగంపల్లి నియోజకవర్గ హైదరనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో పర్యటించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. హైదరనగర్ డివిజన్ గౌతమి నగర్ కాలనీలో స్థానికంగా నెలకొన్న సమస్యలు స్థానిక కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు, స్థానికంగా అనుకోని 80 అడుగుల లోతు సెల్లార్ తీయడంవలన రోడ్, డ్రైనేజ్ వ్యవస్థ క్రుంగిపోవడం కాలనీ వాసుల బ్రతుకు దినదిన గండంగా మారిందని, ప్రక్కన వున్న నివాస సముదాయాలు కూడా క్రుంగుతాయేమోనన్న భయాందోళనలతో కాలని వాసులు జీవిస్తున్నారని... జగదీశ్వర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని కన్‌స్ట్రక్షన్ కంపనీ వారు కనీస సంరక్షక భాద్యతలు తీసుకొని స్థానిక ప్రజలకు ఎదురయ్యే ఇబంధులు తొలగించాలని కోరారు, యుద్ధప్రాతిపదికన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమస్యను పరిష్కరించాలని జి.హెచ్.ఎం.సి కమీషనర్, జోనల్ కమీషనర్ ఇతర అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కూన సత్యం గౌడ్, కొడాలి రవి, కావూరి ప్రసాద్, శ్రీకాంత్, సాద మహేష్, రాజిరెడ్డి, మురళి, మోహన్ రెడ్డి,పరుచూరి వెంకటేశ్వర రావు, కొఠారి వెంకటేష్, మనేపల్లి సాంబశివరావు, రవి, శ్యామ్, వేమూరి సాంబశివరావు గౌతమి నగర్ కాలని వాసులు కుమారస్వామి, కృష్ణకాంత్, పరుచూరి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ పరిధి నాగేపల్లి ఎక్స్ రోడ్ లోని వార్డుకు డ్రైనేజీ సిసి రోడ్డు లేక జనాలు ఇబ్బంది పడుతున్నారని తెలియజేసిన వెంటనే డీఎం ఎఫ్.టి నుండి నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ఐటీ శాఖ, శాసనసభ వివరాల మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుకు మంతిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ రామగిరి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంథని నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత మండలా గ్రామాలని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని మౌలిక సదుపాయాలు కావలసిన నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పదంలోకి తీసుకుపోతున్నారని గతంలో ఎవరు చేయని విధంగా చాలా అద్భుతంగా అభివృద్ధి చేసి చూపే నాయకుడు శ్రీధర్ బాబు అని వారు అన్నారు... నియోజకవర్గ నాయకులు మంత్రి విన్నట్టే ఉండి అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు... ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఓబిసి అధ్యక్షులు బండారి సదానందం, రత్నాపూర్ అధ్యక్షులు కొండు అంజన్న, కాలేశ్వరం మాజీ డైరెక్టర్ సత్రం సమ్మయ్య, తాటి గోపాల్, ఆర్.ఎం.పి మండల అధ్యక్షుడు జగదీశ్వర్, మల్లేష్, కళ్యాణ్, జడల చందర్, బుర్ల రమేష్, పేరాల గోపాల్, గాజు రాజయ్య, గుండ రాజు, ముప్పిడి రవీందర్ఉషా కోయిల నరేష్, బర్ల బాపు, ల్యాబ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

## పాలెం వెంకన్న దేవాలయంలో ద్వజారోహణం,గరుడ పూజలు.



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 12(అక్షరం న్యూస్)**
బిజినపల్లి మండల పరిధిలోని శ్రీఅలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోబ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం దేవాలయంలో ధ్వజారోహణం,విశ్వక్సేన ఆరాధన,పుణ్యావచనం,శ్రీ స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధానఅర్చకులు కోరవి రామానుజాచార్యులు తెలిపారు.ఆయన మాట్లాడుతూ గరుడస్వామి వారిని పూజించిన ఆరాధించిన గ్రహదోష పరిహారం చెంది సంతానం ప్రాప్తిస్తుందని అన్నారు.సంతానం కానీ దంపతులకు గరుడ ప్రసాదం వితరణ చేశారు. మధ్యాహ్నం శ్రీవారి పల్లకి సేవ కార్యక్రమం దేవాలయ ప్రాంగణం నుండి ప్రధాన పురవీధులగుండా రచ్చ కట్టవరకు నిర్వహించారు. ఈసేవా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జున్నాశేఖర్ రెడ్డి,ఆలయ ఈ.ఓ.సిహెచ్ రంగారావు, సురేందర్,భక్తులు సేవ పరులు కార్యక్రమంలోపాల్గొన్నారు. గరుడ ప్రసాదం స్వీకరించిన దంపతులను వేద పండితులు విజయ రాఘవచార్యులు, జయంత్,శుక్లా, శ్రీనివాసచార్యులు ప్రత్యేకంగా వేద ఆశీర్వచనాలు అందజేశారు.మంగళవారం నాడు దేవాలయంలో లక్షాపుష్పార్చన ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బిజినపల్లి మండల స్థాయి విద్యార్థులకు శ్రీ వెంకటేశ్వర స్వామి సుప్రభాత పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పుష్పార్చన కార్యక్రమంలో మహిళాభక్తులు అధిక సంఖ్యలోపాల్గొనాలని కోరారు.ఆలయ చైర్మన్ భక్తులకు అన్నప్రసాద పంపిణీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు.అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారి రంగారావు, కమిటీ సభ్యులు సురేందర్, బాలస్వామి,గోపాలస్వామి, గంధం వెంకటేష్ ఆలయ సిబ్బంది బాబయ్య, ఆలయ సేవకులు జగదీష్,శేఖర్,లోకేష్, బాలు,ఈప్రాంత భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన కార్మికుల ఆకలి బాధలు ప్రభుత్వానికి పట్టదా?

### 18 నెలల బకాయి వేతనాల కోసం ఐటిడిఏ పిఓ కు సమ్మె నోటీసు ఇచ్చిన హాస్టల్ వర్కర్లు..సిఐటియు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 12 /అక్షరం న్యూస్ : గిరిజన కార్మికుల ఆకలి బాధలు ప్రభుత్వానికి కనపడటం లేదా గిరిజన సంక్షేమ శాఖ పోస్టు మెట్రిక్ హాస్టల్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు రావలసిన 18 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని అదేవిధంగా ఆశ్రమ పాఠశాల లు హాస్టల్స్ యందు పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు రావలసిన ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐటీడీఏ పీవోకు సమ్మె నోటీసులు తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర అధికారులు ఆర్థిక శాఖ అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు 18 నెలలుగా జీతాలు ఇవ్వకపోతే కార్మికులు వారి కుటుంబాలు ఎలా బతుకుతాయో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు ఎన్నిసార్లు కమిషనర్ కి గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కి కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులకు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదని బకాయి వేతనాలు చెల్లించలేదని విమర్శించారు చేసిన పనికి వేతనాలు చెల్లించకుండా నెలల తరబడి గిరిజన కార్మికుల తోటి ఐటీడీఏ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తుందని విమర్శించారు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలకు సంబంధించిన చెక్కు 2023 సెప్టెంబర్ 16వ తేదీన ఆర్థిక శాఖకు పంపించారని సెప్టెంబర్ 21వ తేదీన ట్రెజరీలో టోకెన్ నెంబర్ విడుదల చేశారని ఇప్పటివరకు డబ్బులు మాత్రం విడుదల చేయలేదని ఇంత అన్యాయంగా కార్మికుల జీతాలు చెల్లించకుండా పనులు చేయించుకోవడం ఒక గిరిజన సంక్షేమ శాఖలోని నడుస్తుందని విమర్శించారు వేతనాలు నెలనెలా చెల్లించాలని కనీస సామాజిక బాధ్యతను కూడా ప్రభుత్వంగానే గిరిజన సంక్షేమ శాఖ అధికారులు గానీ పట్టించుకోకపోవడం గిరిజన కార్మికుల సేవల పట్ల వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొన్నారు 12,500 వస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాలను అన్యాయంగా 9000 తగ్గించారని తిరిగి పెంచటానికి క్యాటరింగ్ ఏజెన్సీ సర్కులర్ మార్పు చేస్తామని చెప్పిన అధికారులు ఇప్పటివరకు ఆ సర్కులర్ను వేతనాలు పెంచుతూ ఇవ్వలేకపోయారని పేర్కొన్నారు గిరిజన కార్మికుల పట్ల గిరిజన విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని వారి మూలంగా కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని సిఐటియు పేర్కొన్నది కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో మూడుసార్లు ఆర్థిక మంత్రి ఉప ముఖ్యమంత్రి అయినటువంటి భట్టి విక్రమార్క కి ఒకసారి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కి ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రాలు సమర్పించినప్పటికీ కనీసం కూడా వీరి సమస్యల పరిష్కారం కోసం శ్రద్ధ చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు అవుట్సోర్సింగ్ కార్మికుల 18 నెలల బకాయి వేతనాలు చెల్లించడంతోపాటు ఔట్సోర్సింగ్ క్యాటరింగ్ ఏజెన్సీని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జీవో ప్రకారం 15,600 వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించడంతోపాటు 2021 2022 మరియు 2022 2023 ఆర్థిక సంవత్సరాలలో పెరిగిన జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్కులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలని సర్కులర్ విడుదలైన తేదీ నుంచి పాత ఏరియాస్ తో సహా చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలని పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ప్రభుత్వ పెద్దలకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ధర్నాలు చేసిన స్పందించని కారణంగానే నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సిఐటియు నాయకులు ప్రకటించారు ఫిబ్రవరి 16వ తేదీ లోపు బకాయి వేతనాలు చెల్లించాలని లేనియెడల ఫిబ్రవరి 16వ తేదీ తర్వాత ఏ క్షణం నుండైనా నిరవధిక సమ్మె చేస్తామని పేర్కొన్నారు సమ్మె నోటీసు ఇచ్చిన అనంతరం స్పందించిన ఐటీడీఏ పీవో ఔట్సోర్సింగ్ కార్మికులకు నాలుగు నెలల వేతనాలు ఐటీడీఏ నుండి చెల్లిస్తామని రాష్ట్రం నుండి రావాల్సిన బడ్జెట్ రిలీజ్ అయ్యేవిధంగా అధికారులతో మాట్లాడుతామని డైలీ వేజ్ వర్కర్లకు కూడా పెండింగ్ వేతనాలలో కొంతమేరకు చెల్లిస్తామని పూర్తిస్థాయిలో బడ్జెట్ వచ్చిన తర్వాత బకాయి మొత్తం క్లియర్ చేస్తామని పేర్కొన్నారు ఔట్సోర్సింగ్ కార్మికులకు క్యాటరింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని యూనియన్ కోరిన విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు లేఖ రాస్తామని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు అధికారులు హామీలు ఇవ్వడం తప్ప సమస్యలు పరిష్కారం ఖచేయడం లేదని అందుకనే తాము సమ్మె చేయాలని బలంగా నిర్ణయించుకున్నామని సిఐటియు పేర్కొన్నది ఐటిడిఏ పిఓ ను కలిసి సమ్మె నోటీసులు వినతి పత్రాలు అందించిన వారిలో డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ నాయకులు ముత్తయ్య సమ్మక్క లక్ష్మి రాములమ్మ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రామా తిరుపతమ్మ నాగమణి దుర్గా లాలయ్యసరోజా తదితరులు పాల్గన్నారు.

## కోర్కెలు తీర్చే బంగారు దేవుడు... కల్పవృక్ష నారసింహుడు..

- చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వామి....
- ఇక్కడ ఉన్న నారసింహ స్వామి లీలలు అద్భుతం.....
- ముడుపులు కట్టడం అంటే మనలో ఉన్న మాలిన్యాలను వదలడమే......



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 12 /అక్షరం న్యూస్ : కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తిని సోమవారం చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు శ్రీమాన్ రంగరాజన్ స్వామి దర్శనం చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఇక్కడ కొలువై ఉన్న కల్పవృక్ష నారసింహ సాలగ్రామం చాలా విశేషమైనదని సాక్షాత్తు లక్ష్మీనారసింహుడు ప్రసాధితమైనదని అన్నారు. ఇక్కడ ముడుపులు కడితే మంచిదని ఒక్కో భగవంతునికి ఒక్కో విశేషం ఉంటుందని అలానే కల్పవృక్ష నారసింహ స్వామికి ముడుపులు కట్టడమనేది ప్రాశస్త్యమని అన్నారు. అలానే భగవంతుడు మనకోసం భువిలో కొలువై ఉన్నాడనడానికి ఇదే నిదర్శనమని ఇంతటి మహిమాన్వితమైన కల్పవృక్ష నారసింహ సాలగ్రామ దర్శనం మా పూర్వజన్మ సుకృతమని అన్నారు. దర్శనం కొరకు వచ్చిన రంగారాజన్ స్వామి కి ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆలయ మర్యాదలతో సత్కరించడం జరిగినది.

## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఖమ్మం నందు ప్రత్యేక గుండె డాక్టర్ను నియమించాలి....

**బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు.**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 12/ అక్షరం న్యూస్ :/

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఖమ్మం నందు ప్రత్యేక గుండె డాక్టర్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఏవో కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు మాట్లాడుతూ

గతంలో ఉన్న గుండె డాక్టర్ డిప్యూటేషన్ మీద వేరే ప్రాంతానికి బదిలీ కావడం జరిగింది. గుండె డాక్టర్ లేని కారణంగా అనేకమంది గుండె వ్యాధి రోగులు ఇబ్బందులు పడుతున్నారు. కావున తక్షణమే ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఖమ్మం నందు ప్రతేక గుండె డాక్టర్ కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి ఉపేంద్ర సాహు జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చలకూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఆర్డీవో గా వెంకట ఉపేందర్ రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 12/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ ఆర్డీవో గా వెంకట ఉపేందర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. గతంలో ఇక్కడ పనిచేసిన ఆర్డీవో మల్లయ్య గోదావరిఖనికి బదిలి పై వెళ్లారు. ఈ నేపథ్యంలో ఎస్డీసీ, యు ఎల్ సి విభాగంలో హైదరాబాద్ లో పనిచేస్తున్న వెంకట ఉపేందర్ రెడ్డిని రాజేంద్రనగర్ ఆర్డీవో గా నియమిస్తూ రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

## నార్సింగి ఇన్స్పెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 12/ అక్షరం న్యూస్ : నార్సింగ్ పోలీసుస్టేషన్ ఇన్స్పెక్టర్ హరికృష్ణారెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎట్టయ్య ముదిరాజ్, భోగాల శ్రీనివాస్, సంతోష్ ముదిరాజ్, రవికాంత్ రెడ్డి, నర్సింగరావు ముదిరాజ్, లక్ష్మణ్ కుమార్ యాదవ్, సుధాకర్, సత్యనారాయణ ముదిరాజ్, బి రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి చర్యలు తీసుకోవాలి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 12/ అక్షరం న్యూస్ : మంచినీరు సరైన సమయానికి ప్రజలకు అందించాలని ఎంసిపిఐ నాయకుడు నల్లగొప్పుల హరీష్ గౌడ్ అన్నారు. రాబోయే నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని సోమవారం వాటర్ బోర్డు జిఎం రవీందర్ రెడ్డికి స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ పరిధిలో పలు కాలనీలో మిషన్ భగీరథ పైపులు వేసి వదిలి వేశారు. వారికి బిల్లులు కూడా ప్రతి నెల వస్తున్నాయని, మిషన్ భగీరథ ట్యాంకులు ఇంకా ఉపయోగంలోకి రాకపోవడంతో, రాబోయే ఎండాకాలం ని దృష్టిలో ఉంచుకొని పనులు త్వరితగతిన పూర్తి చేసి, నీళ్లు అందించాలని మరియు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ట్యాంకర్లను సిద్ధం చేసి ఉంచాలని, మంచినీరు సరైన సమయానికి ప్రజలకు అందించాలని, నీరు అందని కాలనీలకు మంచినీరు అందించాలని పేర్కొన్నారు. నీటి సమస్య పరిష్కారానికి చేయవలసిన చర్యలను మెమోరండంలో సూచనలుగా పొందుపరచడం జరిగిందన్నారు. బండ్లగూడ పరిధిలో కొత్త కనెక్షన్లు 5 వేల నుంచి 10 వేల వరకు పెరగడం చేత ఇప్పటికే అందిస్తున్న రెండు మిలియన్ గ్యాలన్ల వాటర్ అనేది సరిపోవడం లేదని జిఎం గారు చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా కొత్త పైపులైన్ పనులు హెచ్ ఎండీఏ వారు నిర్మిస్తున్న బ్రిడ్జ్ కారణంగా కొంత ఆలస్యం జరగడం వల్ల త్వరలోనే కొత్త ట్యాంకులకు కనెక్షన్స్ ఇచ్చి పూర్తిస్థాయిలో నిర్మించిన నాలుగు రిజర్వాయర్లను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు స్పందించిన జిఎం వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి నీటి ఎద్దడిని కట్టడి చేస్తామని హామీ ఇచ్చారు. నీటి సమస్య గురించి కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు జరుగుతున్నాయని జిఎం తెలిపారు. సన్ సిటీ పద్మశ్రీ హిల్స్లో లో స్థలం లేని కారణంగా కొత్త రిజర్వాయర్ నిర్మాణానికి ఆలస్యం అవుతుందని జిఎం వివరించారు. ఈ కార్యక్రమం లో రాంప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్గా అదనపు బాధ్యతలు స్వీకరించిన బీజేఎంసీ కమిషనర్ శరత్చంద్ర




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 12/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ బి శరత్ చంద్ర నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్గా అదనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్తో పాటు నార్సింగి మున్సిపాలిటీకి సంబంధించిన వ్యవహారాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

**చర్చనీయాంశంగా నార్సింగి మున్సిపాలిటీ...**

నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ సురేందర్ రెడ్డి చాలా కాలం సెలవు పెట్టడంపై స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఒక్కసారిగా నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ మారిపోవడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయని స్థానికులు అనుకుంటున్నారు. దీనికి తోడు ఈ మధ్యకాలంలో హెచ్ఎండిఏ డైరెక్టర్ పై జరుగుతున్న విచారణలో నార్సింగి మున్సిపాలిటీలోని నిర్మాణం జరుగుతున్న ఓ బహుళ అంతస్తు నిర్మాణంలో లో భారీగా ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు రావడం. ఆరోపణలు వచ్చిన ఒక్కరోజులోనే వెంటనే కమిషనర్ దీర్ఘకాలిక సెలవు పెట్టడం పై పలు అనుమానాలు ఉన్నాయని నార్సింగి మున్సిపాలిటీ ప్రజలు అనుకుంటున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన:-వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ అనంద్ కుమార్



వరంగల్ జిల్లా /తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్ :వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 19 డివిజన్ గాంధీ నగర్ లో కొట్టే నవమ్మ దశ దిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సెయింట్ పాల్స్ స్కూల్స్ అధినేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్,వరంగల్ పార్లమెంట్ ఎంపీ అస్పరెంట్ ఆనంద్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌరం అభిలాష్, దామెర రమేష్,మేకల ప్రణయ్ దీప్,బొచ్చు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు...

## గ్రామంలోని సమస్యలను పరిష్కరించండి..



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఫిబ్రవరి 12 (అక్షర న్యూస్) గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించండి ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి, బోధసు స్వామి లింగన్నపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడానికి దారి లేక చాలా రోజుల నుండి రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ వద్ద డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక రోగాల బారిన పడుతున్నారు. గ్రామంలో నేర నియంత్రణకు ఉన్నటువంటి నిఘా నేత్రాలు సక్రమంగా పనిచేయడం లేదు. అంగన్వాడి కేంద్రం మధ్యలో ఆగిపోయిన నిర్మాణన పనులు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి సమస్యలుఉదాహరణలు మాత్రమే. ఉన్నత అధికారులు ఈ సమస్యలన్నిటిపై స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## తిరుపతి గౌడును అభినందించిన ఎమ్మెల్యే



మానకొండూర్ /కరీంనగర్/ఫిబ్రవరి 12(అక్షరం న్యూస్)

మండలంలోని కాచాపూరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి ను ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు.కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి ఆలయ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఆలయ అభివృద్ధి స్థితిగతులపై ఎమ్మెల్యే మాట్లాడుతుండగా గట్టు తిరుపతి గౌడ్ స్పందించారు.ఆలయ అభివృద్ధికి 20వేల 116 రూపాయల చెక్కును భక్తుల , పాలకవర్గం సమక్షంలో ఎమ్మెల్యే సత్యనారాయణకు అందించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదీర్ఘమైన అనుభవం,యువ నేతగా పేరున్న గట్టు తిరుపతి గౌడ్ ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేయడం అభినందనీయమని కొనియాడారు.ప్రతి ఒక్కరూ ఆలయ కమిటీకి ఆర్థిక సహాయం అందజేసి ముందుకు రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్,ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ**



మానకొండూర్/కరీంనగర్/ఫిబ్రవరి 12(అక్షరం న్యూస్)

ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ వెల్లడించారు. ఆదివారం ఆయన మండలంలోని కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారంకు,హాజరయ్యారు. అధికారులు పాలకవర్గాన్ని ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు.ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సత్యనారాయణ మాట్లాడారు.ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు ఆలయాల అభివృద్ధికి కీలకపాత్ర పోషిస్తుందన్నారు.మత్స్య గిరింద్ర స్వామికి ఉత్తర తెలంగాణలో ఓ ప్రత్యేకత ఉందన్నారు.మత్స్య గిరింద్ర స్వామి ఆలయం కాకతీయుల కాలం నాటిదని ఈ ఆలయంలో కాకతీయ రాజులు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పూర్వీకులు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. అభివృద్ధికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ ఇరవై వేల 116 విరాళాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. యువ నేతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు.ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిగా నిధులు మంజూరు చేసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఆదర్శవంతంగా చేయుటకు కీలకపాత్ర పోషిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్,ఎంపీడీవో శ్రీ వాణి,ఖాజా బషీరుద్దీన్,మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి,పాలకవర్గం సభ్యులు,కోరేం రాజిరెడ్డి,నాంపల్లి తిరుపతి,ఇస్సాముద్దీన్,షారుక్, తాడిచెర్ల తిరుపతి,బోనాల శ్యాంసుందర్,ఎడ్ల కొండల్, కాంగ్రెసు సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యగిరీంద్ర స్వామి జాతర పోస్టర్ ను

**ఆవిష్కరించిన ఎమ్మెల్యే**



మానకొండూర్/కరీంనగర్/ఫిబ్రవరి 12( అక్షరం న్యూస్)

శంకరపట్నం మండల పరిధిలోని కొత్తగట్టు గుట్టపై గల శ్రీమత్స్య గిరీంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీమత్స్యగిరీంద్రస్వామి మత్స్యగిరీంద్రుడి రూపంలో మండలంలోని కొత్తగట్టు గుట్టపై వెలిశాడని ప్రతి సంవత్సరం శ్రీ మత్స్యగిరీంద్రస్వామి బ్రహ్మోత్సవాలను ప్రభుత్వం, దేవదాయ ధర్మాదాయ శాఖ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని,ఈ జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని వసతులు సమకూర్చాలని ఏవో కు ఇట్టి దేవాలయానికి నూతన ధర్మకర్తల మండలిని దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రభుత్వం నియమించిందని,చైర్మన్ గా గ్రామ మాజీ ఎంపిటిసి ఉప్పుగళ్ల మల్లారెడ్డి కి ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలోఈవో సుధాకర్,చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాసు గౌడు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# సారు బుల్కాపూర్ నాలాను కాపాడండి...

- ఇంకా కొన్ని రోజులు అయితే ఇక్కడ బుల్కాపూర్ నాలా ఉందని చరిత్రలో చదువుకునే పరిస్థితి వస్తుందా...?
- మణికొండ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు అడ్డేది
- నిర్మాణాలను అడ్డుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం
- బుల్కాపూర్ నాలాపై అనుమతులు లేకుండా నిర్మాణాలు...
- బుల్కాపూర్ నాలాపై నిర్మాణాలు చేస్తుంటే ఇరిగేషన్ అధికారులు నిద్రపోతున్నారా...?



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 12/ అక్షరం న్యూస్ :

అడ్డుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వల్ల బుల్కాపూర్ నాలా అంతరించిపోతుంది. బుల్కాపూర్ నాలా కబ్జా అవుతుందని తెలిసినా కూడా అధికారులు చూసి చూడనట్టు మారడం పొరపాటుగా మారింది. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు గత కొంత కాలంగా కొనసాగుతున్నాయి. చర్యలు తీసుకునే వారు లేకపోవడంతో ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారిపోయింది. అక్రమ నిర్మాణదారులు కేవలం తమ పబ్బం గడుపుకోవడానికి విసిరేసే చిల్లర కోసం అక్రమ నిర్మాణాలను అధికారులు ప్రోత్సహిస్తున్నారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. అధికారులు వెనుకాడుతుండటంతో నిర్మాణాలు యధావిధిగా కొనసాగుతున్నాయి. కానీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదని అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎక్కడ లేని విధంగా ఇక్కడ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కొత్తగా వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు కొన్ని అక్రమ నిర్మాణాలు గుర్తించి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. పర్మిషన్ లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. బుల్కాపూర్ నాలా పై అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నారంటూ స్థానికంగా చర్చ కొనసాగుతుంది. అధికారులకు నిర్మాణాదారులకు మధ్య చీకటి ఒప్పందలు జరిగినట్లు స్థానికులు తెలుపుతున్నారు. కమర్షియలు నిర్మాణాలు చేస్తున్నారు. ఇకపై బుల్కాపూర్ నాలా పలానా చోట ఉందని ఇక బుక్స్ లలో, పేపర్లలో చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందా...? అంటే అవుననే సమాధానం వస్తుంది. ఎందుకంటే ఇక్కడ పుల్కాపూర్ ఉండాలా కూచివేసి నిర్మాణాలు చేస్తుంటే చర్యలు చేపట్టాల్సిన రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఎలా ఇస్తారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు బుల్కాపూర్ నాలాపై నిర్మాణాలు చేస్తుంటే అన్నీ తెలిసి సైలెంట్ అవ్వడం వెనక ఆయానిర్మాణదారుల తో కుమ్మక్కయ్యరా అనే అనుమానం ప్రజల నుండి వ్యక్తం అవుతుంది. ఈ నిర్మాణాల పట్ల ఇరిగేషన్ ఏఈకి వివరణ కోసం ఫోన్ ద్వారా ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. ఇకనైనా అధికారులు నిద్రమత్తు వీడి బుల్కాపూర్ నాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## మొక్కల పెంపకంతో భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం

**ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఉపాది కూలీలు**



కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్)

మొక్కల పెంపకంతో భావి తరాలకు స్వచ్ఛమైన వాతావరణం లభిస్తుందని మల్లాపూర్ గ్రామ సెక్రెటరీ పద్మ అన్నారు.గ్రామంలోని పెద్దమ్మ ఆలయం ఆవరణలోని మొక్కలు నాటారు.ప్రతీ మొక్క వృక్షంగా ఎదిగే వరకు కాపాడే బాధ్యత గ్రామస్థులదేనని, వారి సహకారంతో అభివృద్ధి సాధ్యమన్నారు.మొక్కలను కారోబార్ అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, చెన్నాడి శ్రీధర్ రెడ్డి, ఉపాది కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, కలిసి మొక్కలు నాటడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## నల్ల బ్యాడ్జీలుధరించిఉపాధ్యాయుల నిరసన




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:**

అపరిష్కృతంగా ఉన్న గు రుకుల ఉపాధ్యాయుల సమస్యలను వెం టనే పరిష్కరించాలని రాష్ట్ర గురుకులాల జేఏసీ జివిటిఎఫ్ పిలుపుమేరకు సోమవా రం ఎల్లారెడ్డి గురుకుల విద్యాలయంలో సి బ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్య క్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూరాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయు లకు గత ఐదేళ్లుగా బదిలీలు ప్రమోషన్లు జి ఓ 317అమలు చేయక అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకోవాల ని డిమాండ్ చేశారు సీనియర్లకుప్రమోషన్లు ఇవ్వకుండా,జీవో 317 అమలు చేయకుం డా తాత్సారం చేస్తూ ఈనెల14వతేదీననూ తన నియామకాలకు ఉత్తర్వులు జారీ చే యడానికి సిద్ధపడ్డారని ఆవేదన వ్యక్తం చే శారు ప్రభుత్వ ఉత్తర్వుల వల్లపదివేల మం ది సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోతార ని అలాగే ఐదేళ్లుగా దూరప్రాంతంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు నిరాశ నిస్పృహ లకు లోనవుతున్నారని పేర్కొన్నారు ఈ కా ర్యక్రమంలో గురుకుల బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఫిబ్రవరి.12/ అక్షరం న్యూస్‌బీ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపుకలెక్టర్ పి. రాంబాబు అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజా రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బైక్ ర్యాలీ

**16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి.**



గోదావరిఖని ప్రతినిధి /పెద్దపల్లి/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:

బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్నకార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సోమవారం సాయంత్రం తిలక్ నగర్ నుంచి ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చడం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడానికి అదే విధంగా దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ లకు కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్ప చూస్తున్నా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు రైతులు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం ఈనెల 16న తలపెట్టిన దేశవ్యాప్త గ్రామీణ బంధులో సింగరేణి కార్మికులు కాంట్రాక్టు కార్మికులు ఈ సమ్మెలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అందరూ పాల్గొనాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేస్తూ బైక్ ర్యాలీ తిలక్ నగర్ రమేష్ నగర్ ఎల్బీనగర్ విట్టల్ నగర్ వివిధ కార్మిక వాడల్లో బైక్ ర్యాలీతో ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే విశ్వనాథ్,ఏఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి ఎం రాయమల్లు, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమార్,ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఎల్ భీమన్న,ఈ రాజేందర్, ఎస్ఎస్సి డబ్ల్యూ కార్యదర్శి సిహెచ్ శేఖర్ మోహన్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఎల్ భీమన్న జి రాములు ఎం రామస్వామి ఎండి కాసిం కార్మికులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

# విద్యానగర్ లో నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న బహుళ అంతస్థులపై చర్యలు ఏవి..?

- ఓ అధికారి పరోక్ష సహకారంతో విద్యానగర్ పంచాయితీలో బహుళ అంతస్థుల నిర్మాణాలు....
- తక్షణమే జిల్లా అధికారులు స్పందించాలి బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ : యెర్రా కామేష్



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.12/ అక్షరం న్యూస్‌బీ చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ కలెక్టరేట్ గ్రీవెన్స్ సందర్భంగా డిఆర్ఓ రవీంద్రనాథ్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయితీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న పంచాయితీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ,చుంచుపల్లి మండల పంచాయితీలో విధులు నిర్వహిస్తున్న కీలక అధికారి పరోక్ష సహకారంతో విద్యానగర్ పంచాయితీలో బహుళ అంతస్థుల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజకీయ నాయకులు, బడా వ్యాపారులు ఆర్థిక,రాజకీయ అండదండలతో ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా, పంచాయితీ రాజ్ చట్టాలకు వ్యతిరేకంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపడుతున్నా జిల్లా పంచాయితీ అదికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నరని ఇది సరైంది కాదన్నారు. ఇప్పటివరకు ఎన్ని బహుళ అంతస్థుల నిర్మాణాలకు నోటీసులు ఇచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. నోటీసులు ఇచ్చి ఫోటోలు దిగి పేపర్లకు ఫోటోలు ఇచ్చి చేతులు దుల్పుకుంటున్నారని, తర్వాత యదావిధంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్,జెట్టి ఆనందరావు, వంశీ, సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో లింగన్నపేట

- పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోని కార్యదర్శిలి
- గ్రామంలో పనిచేయని నిఘా నేత్రాలులి
- పి హెచ్ సి కి దారి లేక రోగుల అవస్థలులి
- డబల్ ఇండ్లలో డ్రైనేజీ సమస్య- దుర్గంధంలో ప్రజలులి
- సమస్యలు పరిష్కరించాలంటున్న గ్రామస్తులులి





రాజన్న సిరిసిల్ల /గంభీరావుపేట ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్) పాలకవర్గాల పదవులు ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ప్రస్తుతం జిల్లాలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నడుస్తున్నప్పటికీ పారిశుద్ధం మురికి నీరు పై ప్రత్యేక చర్యలు చేపట్టకపోవడంతో చెత్తాచెదారం వలన దుర్గంధం వెదజల్లుతుంది. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దారి లేక రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.అధికారుల నిర్లక్ష్యం స్థానిక నాయకుల వైఫల్యం వలన నిత్యం ఆసుపత్రికి వచ్చే రోగులకు అవస్థలు తప్పడం లేదు. పొలాలకు నీరు వెళ్లేందుకు కాలువను తీశారు. పైప్ లైన్ వేయడం మరిచారు. నెలలు గడుస్తున్న సమస్యను పరిష్కరించకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో కూడా అంబులెన్స్ వెళ్లడానికి కూడా దారి లేకపోవడంతో ఆసుపత్రికి వెళ్లే రోగులు నానా అవస్థలు పడుతు న్నారు. వృద్ధులు ఆసుపత్రికి వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండాగ్రామంలోని ముఖ్య కూడలితో పాటు గ్రామంలో ఏర్పాటు చేసిన అన్ని నిఘా నేత్రాలు పనిచేయడం లేదు. తరచు గ్రామంలో అనేక సంఘటనలు జరుగుతున్నందున పలు సంఘటనల నియంత్రణ కొరకు సీసీ కెమెరాలు బాగు చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అలాగేగత ప్రభుత్వం పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక ఇండ్ల పక్కనే ఉన్న మురికి నీరు గుంతలు నిండి దోమల వలన కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకుని డ్రైనేజీ లను బాగు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ సమస్యలు ఉదాహరణలు మాత్రమే గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయని ఉన్నతాధికారుల స్పందించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బహు భాషావేత్త కు భారతరత్న

**తెలుగు భాషా సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా భాద్యులు సామల లక్ష్మీనర్సయ్య**



**చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్ )**

పదిహేడు భాషల్లో అనర్గళంగా మాట్లాడగల, చదువగల, రాయగల గొప్ప సాహితీ యోధుడు, మడమ తిప్పని అంకుటిత దీక్షాపరుడు, రాజకీయ రంగంలో మేలిమి ముత్యం, ఆర్థిక సంస్కరణల అపర భగీరధుడు, సాదాసీదా వ్యక్తిత్వం, ముఖ్యంగా మౌనముద్రుడు మన తెలుగు తేజం పి. వి. నరసింహారావు కి భారతరత్న అవార్డు రావడం భారత ప్రజలందరిని పులకింపజేసిందని కరీంనగర్ జిల్లా తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం తరపున పీవీ కి శతకోటి నమస్కారమలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని కరీంనగర్ జిల్లా తెలుగు భాషా సంక్షేమ సంఘం జిల్లా భాద్యులు సామల లక్ష్మినర్సయ్య అన్నారు .వారి సాహితి ప్రస్తానం వెలకట్టలేనిది, ప్రతి తెలుగు వారు గర్వించదగ్గ సమయము ఇదని , ఈ సందర్భంగా మా సంఘం సభ్యులు, పండితులు, ప్రేమ్ సాగర్, శేఖర్, శ్రీనివాస్, మల్లేశం, నాగరాజు, విజయ్, తిరుపతి, అరుణ, కళావతి, వారందరు శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.

# సమ్మెలో కార్మికులందరూ సమిష్టిగా పాల్గొనాలి...

**- ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న...**




మహబూబాబాద్/కేసముద్రం/ ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:-ఈనెల 16న జరిగే సమ్మెలో కార్మికులందరూ సమిష్టిగా పాల్గొనాలని ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న కార్మికులను కోరారు.సోమవారం నాడు స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎడ్ల బండ్ల హమాలీలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ఏఐసీటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కార్మికులందరూ సమిష్టిగా పాల్గొనాలన్నారు.పోరాడి తెచ్చుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు,యజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా చేశారన్నారు.హక్కుల రక్షణకు ఐక్యంగా ఉద్యమించడమే పరిష్కారమని తెలిపారు.కార్మికులందరూ సమిష్టిగా పాల్గొని దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సామ ప్రభాకర్ రెడ్డి,బానోత్ కిషన్,చిన్న వెంకన్న,తెజావత్ లచ్చు, బానోత్ శ్రీను,యాకయ్య,భూక్యబద్రు,నిమ్మల బోయిన ఉప్పలయ్య,సంపత్, ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్: మండల కేంద్రంలో పద్మశాలి కుల బాంధవుడైన శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతిని పద్మశాలి కుల బాంధవులు అంబరంగా వైభవంగా నిర్వహించారు. సోమవారం రోజున జయంతి వేడుకలను పురస్కరించుకొని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించగా అనంతరం ఆలయం నుంచి భక్త మార్కండేయ చిత్రపటాన్ని పూర వీధిలో తిప్పుతూ అంబేద్కర్ చౌక్ మీదుగా మార్కండేయ చిత్రపటంతో నిర్వహించిన శోభాయాత్రలో మహిళల కోలాటం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# గుడి, బడి, మసీదు, చర్చి అనే తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులు

**బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండని అడిషనల్ కలెక్టర్ కు పోతురాజు రవి ఫిర్యాదు**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.12/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం పట్టణంలో గల్లీ గల్లీలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న బెల్ట్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం టౌన్ యూత్ ప్రెసిడెంట్ పోతురాజు రవి జిల్లా అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గుడి, బడి, మసీదు, చర్చి అనే తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల వల్ల మహిళలకు చదువుకుంటున్న పిల్లలకు ఇబ్బంది కలుగుతుందని వెంటనే బెల్ట్ షాపులు తొలగించి వాటి నిర్వాహకులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలన్నారు. కొత్తగూడెంలో బెల్ట్ షాపులు నిషేధించే వరకు విడతల వారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల వల్ల కుటుంబాల్లో గొడవలు జరిగి జీవితాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా కూలీ చేసి సంపాదించిన డబ్బులను మద్యం మత్తులో అధిక ధరలు వెచ్చించి బెల్ట్ షాపులకు ఖర్చు పెడుతూ కుటుంబాలను రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్, అలీ భాయ్, సునీల్, షారుఖ్ పాల్గొన్నారు.

# కళాశాల విద్యార్థులకు రక్త పరీక్షలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్: రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ హేమచందర్ అన్నారు సోమవారం వైద్య అధికారు లు డాక్టర్ సంగీత డాక్టర్ సంజయ్ ల ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు రక్త పరీక్ష లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రవితేజ సునీత ఏఎన్ఎం సిరాజ్ తది తరులు కళాశాల అధ్యాపకబృందం అధ్యాపకేతర బృందం కళాశాలకు చెందిన విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఉచిత గ్యాస్



చొప్పదండి / కరీంనగర్, ఫిబ్రవరి 112(అక్షరం న్యూస్ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద చొప్పదండి పట్టణంలోని అర్హులందరికీ ఆదివారం రోజు భారత్ గ్యాస్ (నిర్మల ఏజెన్సీ) వారి సహకారంతో సిలిండర్, గ్యాస్ స్టవ్, రెగ్యులేటర్, గ్యాస్ పైపు వారికి ఉచితంగా అందచేసినారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని,ఆ పథకాలలో ఒక దాని పేరే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన అని,ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మహిళలకు 75 లక్షల ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్లను అందించబోతోంది. వచ్చే మూడేళ్లలో మహిళలకు ఈ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నారు అని అన్నారు . కేబినెట్ ఈ నిర్ణయం తర్వాత దేశంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారుల సంఖ్య 10.35 కోట్లకు పెరిగిందని,ప్రధాన మంత్రి ఉజ్వల యోజనను 2016 లో మోడీ ప్రభుత్వం ప్రారంభించిందని,ఈ పథకం యొక్క లక్ష్యం పేద, తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన మహిళలు ఎల్పీజీ సిలిండర్ ప్రయోజనం పొందవచ్చని, ఈ పథకం కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) నివసిస్తున్న మహిళలు ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ నాయకులు జిట్ట కుమార్, గంగు సంపత్, మెడిచెలిమి చంద్రయ్య, కొక్కుల ప్రణీత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మేకప్ వేసుకోనున్న సమంత



హైదరాబాద్,ఫిబ్రవరి12(అక్షరం న్యూస్)

మయోసైటిస్ అనారోగ్య కారణంతో సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన అగ్ర కథానాయిక సమంత మళ్లీ చురకుగా నటనకు రాబోతోంది . తను అంగీకరించిన చిత్రాలు, సిరీస్‌లు పూర్తి చేసి ప్రస్తుతం రెస్ట్‌లో ఉంది. ఈ గ్యాప్‌లో విదేశాల్లో చికిత్స పొందింది సామ్. తాజాగా సమంత నుంచి అభిమానులకు తీపి కబురు అందింది. సమంత బ్యాక్ టు వర్క్ అని సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. త్వరలో మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు అభిమానులకు తీపి కబురు వినిపించింది. గతేడాది 'శాకుంతలం', 'ఖుషి' చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన సమంత 'సిటాడెల్' చిత్రీకరణ తర్వాత సినిమాల నుంచి విరామం తీసుకుంది. తాజాగా సినిమా చిత్రీకరణను మొదలు పెడుతున్నట్లు తెలుపుతూ ఇన్స్టా వేదికగా ఓ 'ఇప్పటికే చాలా మంది ఎప్పుడు షూటింగ్ సెట్‌లో కనిపిస్తారని అడుగుతున్నారు. ఇప్పుడు ఆ టైమ్ రానే వచ్చింది. 'నేను త్వరలో మళ్లీ నా పనిని ప్రారంభించబోతున్నాను. కొన్ని రోజులు గా నేను ఒక నిరుద్యోగిగా ఖాళీగా ఉన్నాను. ఇటీవల నేనునా స్నేహితులు కలిసి హెల్త్ పాడ్‌కాస్ట్‌పై ఓ కార్యక్రమం చేశాం. త్వరలో దాన్ని విడుదల చేస్తాం' అని చెప్పారు సమంత. అయితే సమంత తదుపరి చిత్రాలు ఏంటనే విషయంపై ఎలాంటి క్లారిటీ లేదు. తను నటించిన సిటాడెల్ సిరీస్ విడుదలకు సిద్ధమవుతోంది. రాజ్ అండ్ డీకే ఈ సిరీస్‌కు దర్శకులు.

## విశ్వంభర కోసం రామోజీలో సెట్



హైదరాబాద్,ఫిబ్రవరి12(అక్షరం న్యూస్)

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ షూటింగ్ సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్‌ను వేస్తున్నట్లు సమాచారం. ఇక ఈ సెట్‌లో మెగాస్టార్‌తో పాటు విలన్స్‌పై భారీ యాక్షన్ సీన్స్ ను షూట్ చేయనున్నట్లు టాక్. అయితే ఈ సీక్వెన్స్‌లో చిరంజీవి గెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందని యాక్షన్ విజువల్స్‌గా కూడా గూస్‌బంప్స్ తెప్పిస్తాయని తెలుస్తుంది. ఇక ఇదే గనుక నిజం అయితే మెగా ఫ్యాన్స్‌కు చాలా రోజుల తర్వాత ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక ఈ మూవీ సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## షీనాబోరా హత్య కేసు

### నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ

హైదరాబాద్,ఫిబ్రవరి12(అక్షరం న్యూస్)

2015లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షీనా బోరా హత్య కేసుపై డాక్యుమెంటరీ తీస్తున్నట్లు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఇంద్రాణీ ముఖర్జియా స్టోరీ: బరీడ్ ట్రూత్' అనే పేరుతో ఈ డాక్యుమెంటరీ రానుండగా.. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రీసెంట్‌గా విడుదల చేసింది చిత్రబృందం. ఇక ఫస్ట్ లుక్‌తోనే ఈ డాక్యుమెంటరీకి ఫుల్ పాపులారిటీ రాగా తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. 2015లో షీనాబోరా హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కన్నతల్లే కూతుర్ని చంపేసిన వైనం అందర్నీ విస్మయానికి గురి చేసింది. ఏప్రిల్, 2012 సంవత్సరంలో 24 ఏళ్ల షీనా బోరాను తల్లి ఇంద్రాణి ముఖర్జీ, ఆమె అప్పటి డ్రైవర్ శ్యాంవర్ రాయ్, ఆమె మాజీ భర్త సంజీవ్ ఖన్నాలతో కలిసి కారులో గొంతుకోసి చంపారు. ఆ తర్వాత రాయ్‌గఢ్ జిల్లాలోని అడవిలో ఆమె మృతదేహాన్ని కాల్చివేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దేశవ్యాప్తంగా అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. ఇక ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న ఇంద్రాణి ముఖర్జీ గత ఆరున్నర సంవత్సరాలుగా జైలులో ఉండి మే 2022 లో జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఇంద్రాణి ముఖర్జీ జీవితం ఆధారంగా ఈ డాక్యుమెంటరీ రానున్నట్లు తెలుస్తుంది.

## విహారయాత్రలో విషాదం..

### సీతపల్లి వాగులో మునిగి ముగ్గురు విద్యార్థులు మృతి

రంపచోడవరం,ఫిబ్రవరి12(అక్షరం న్యూస్) విహారయాత్రకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు మృత్యువాత పడ్డారు. ఈ విషాద సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ. పోలవరం గ్రామం సీతపల్లి వాగులో జరిగింది.. ఈ ఘటనతో గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఈ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఆదివారం కావడంతో రంపచోడవరం విహారయాత్రకు వెళ్లారు. సీతపల్లి వాగులో సరదాగా దిగి స్నానం చేస్తుండగా వారిలో ముగ్గురు వాగు లోతుల్లోకి వెళ్లి ప్రమాదవశాత్తూ మునిగిపోయారు. మిగిలిన ఇద్దరూ బయట పడ్డారు. పదహారేళ్ల వీర వెంకట అర్జున్ , అండిబోయిన దేవి చరణ్ , లావేటి రామన్ లు గల్లంతు అయ్యారు. వెంటనే సమాచారం తెలుసుకున్న రంపచోడవరం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలు వెలికితీశారు.. అనంతరం పోస్టుమార్టం కోసం రంపచోడవరం ఆసుపత్రికి తరలించారు. దీనితో రంప ఎర్రంపాలెంలో విషాదం అలముకుంది. ఈ ఘటన మూడు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది.. చిన్నారులు మృతిచెందడంతో.. వారి కుటుంబ సభ్యులను అదుపుచేయడం ఎవ్వరివల్లా కావడం లేదు.

# మహేశ్ సరసన ఇండోనేషియా బ్యూటీ





హైదరాబాద్,ఫిబ్రవరి12(అక్షరం న్యూస్)

మహేష్‌బాబు, ఎస్‌ఎస్.రాజమౌళి కాంబోలో 'ఎస్‌ఎస్‌ఎంబీ 29' సినిమా ప్రకటించినప్పటి భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ఇంకా ప్రారంభం కాలేదు కానీ సినిమాపై రకరకాల వార్తలు పుట్టుకొస్తున్నాయి. సినిమా కథ నుంచి నటీనటుల వరకూ ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. తాజాగా మరో వార్త నెట్టింట షికారు చేస్తోంది. ఈ చిత్రం హీరోయిన్ ఎవరనే అంశం ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంది. పాన్ వరల్డ్ స్థాయిలో ఈ సినిమాని తెరకెక్కించనున్న రాజమౌళి.. దానికి తగ్గట్లు విదేశీ నటులనూ ఎంపిక చేసుకునే ఆలోచనలో ఉన్నారని టాక్. ఈ మేరకు ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఇందులో హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయనే వార్త వైరల్ అవుతోంది. చెల్సియా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రాజమౌళిని ఫాలో అవుతుండడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది. ఇంతకుముందు బాలీవుడ్ హీరోయిన్ ఒకరు మహేశ్ సరసన నటించే ఛాన్స ఉందంటూ గాసిప్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో ఎంత నిజం ఉందనేది తెలియాలంటే జక్కన్న నోరు విప్పాల్సిందే! ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చి చివర్లో లేదా ఏప్రిల్‌లో ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుందని తెలుస్తోంది. చెల్సియా గురించి చెప్పాలంటే ఆమె జకార్తాలో చదువు పూర్తి చేసి 2013లో హాలీవుడ్ ఫిల్మ్ 'రి÷-రెన్'తో వెండితెరకు పరిచయం అయింది. తర్వాత 'స్ట్రీట్ సొసైటీ', 'హెడ్‌షాట్', 'మే ది డెవిల్ టేక్ యు' తదితర సినిమాలతో మంచి గుర్తింపు పొందింది. మరోవైపు, మార్వెల్ సినిమాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకుంది. ప్రస్తుతం క్రిస్ హెమ్స్‌వర్త్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించనున్నారని కథనాలు వస్తున్నాయి. వీటిలో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వెలువడాల్సిందే.

# షాడో ఇమేజ్ కాదు..దమ్ముంటే నేరుగా రాయండి

### విమర్శకులకు హరీష్ శంకర్ సవాల్



హైదరాబాద్,ఫిబ్రవరి12(అక్షరం న్యూస్)

షాడో ఇమేజ్ పెట్టి కాదు.. దమ్ముంటే నా ఫొటో వేసి.. నిర్మాత ఇంట్లో మద్యం తాగాడని రాయ్.. అంటూ బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ ÷ర్ అయ్యారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 'ఈగల్' మూవీ సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హరీష్ శంకర్ అతిథిగా హాజరయ్యారు. 'ఈగల్' సినిమాపై వస్తున్న ట్రోలింగ్ గురించి మాట్లాడుతూ.. తనపై లేనిపోని వార్తలు రాస్తున్న వారిపై ఆయన ఫైర్ అయ్యారు. మేము ఏ పొలిటికల్ అజెండా లేకుండా సినిమాలు తీయాలి. సినిమా అంటే ఒకటి కళాత్మకం.. రెండోది వ్యాపారం. నా సినిమా అన్ని పార్టీల వాళ్లు చూడాలని కోరుకుంటా. ఒక వర్గాన్ని దూరం చేసుకోవాలనే ఆలోచన నాకు ఎందుకు ఉంటుంది. పవన్ కళ్యాణ్ గారు కూడా నా గురించి చెప్పారు. 'మీరు సినిమా డైరెక్టర్. జనసేనకు సంబంధించి కానీ, వేరే ఇతరత్రా విషయాలలో కానీ మీరు రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదు'ని స్ట్రిక్ట్‌గ్రా చెప్పారు. మేము ఏ సినిమా చేస్తున్నా.. హౌస్‌ఫుల్ అవ్వాలని అనుకుంటాం. మాకు ఎటువంటి అజెండాలు ఉండవు. కార్తిక్ రెండో సినిమా చేసుకుంటున్నాడు. మేము ఉన్నాం కదా.. మా మీద సెటైర్లు వేసుకోండి. మేము రెడీ. అతనిపై సెటైర్లు ఆపండి. ఒక చిన్న లైన్ మిస్ అవుతున్నాం. క్రిటిసిజమ్‌కి, ట్రోలింగ్‌కు తేడా తెలియకుండా పోతుంది. విమర్శ వేరు.. ఎద్దేవా, ఎగతాళి వేరు. ఎవరో సోషల్ మీడియాలో ట్రోల్ చేశారంటే అర్థం ఉంది. మన రివ్యూస్ కూడా ట్రోల్ చేసే విధంగా ఉన్నందుకు బాధేస్తుంది. నాలుగు సంవత్సరాల నుండి సినిమా లేదు.. నిర్మాత ఇంట్లో కూర్చుని తెల్లవార్లు మద్యం తాగాడు ఓ డైరెక్టర్.. ఇతను పవన్ కళ్యాణ్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టాడు అంటే.. ఇంకెవరు? మొత్తం రాసే ధైర్యం ఉండదు.. ఒక షాడో ఇమేజ్ పెడతారు. రా.. దమ్ముంటే నా ఫొటో వేసి.. హరీష్ శంకర్ తెల్లవార్లు తాగాడు అని రాయ్. నీ కౌంటర్‌కి నేను కౌంటర్ వేస్తాను. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటకు ముందు గ్యాప్ వచ్చింది అంటుంటాడు. నేనిప్పుడు రెండు సినిమాలు చేస్తున్నా. 'ఉస్తాద్ భగత్ సింగ్', 'మిస్టర్ బచ్చన్'. అతి త్వరలో పెద్ద హీరోలతో మరో రెండు సినిమాలు ప్రకటించబోతున్నా. ఇదేమన్నా ప్రొగ్రెస్ రిపోర్టా? మా నాన్నలాగా ఫీజ్ కట్టావా.. నేను ఏం చేస్తున్నానో నీకు చూపించడానికి?. నాలుగు కాకపోతే ఐదేళ్లు కుదరదు. నీకు ప్రాబ్లమ్ ఏంటి? నీ ఇంటికి వచ్చి ఏమైనా అడుగుతున్నానా? నా రెంట్ కట్టండని. ట్రోలింగ్ మాకేం కొత్తకాదు. మేము సినిమా రంగంలోకి అడుగుపెట్టేటప్పుడే.. మా అమ్మనాన్నలే మాపై మొదట ట్రోల్ చేశారు. సినిమా పుట్టాకే వెబ్‌సైట్స్ పుట్టాయ్. వెబ్‌సైట్స్ పుట్టాక సినిమా పుట్టలేదు. అన్నిటికి తెగించి.. ఎన్నో సౌకర్యాలు, సుఖాలు త్యజించి ఇక్కడకొచ్చి నిలబడ్డాం. అందరినీ అనడం లేదు. మళ్లీ అందరూ భుజాలు తడుముకోకండి. అని హరీష్ శంకర్ సీరియస్ అయ్యారు.

## నష్టాలతో ముగిసిన సూచీలు

### 500 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్

ముంబయి,ఫిబ్రవరి12(అక్షరం న్యూస్)

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలు చవిచూశాయి. దిగ్గజ షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీలను పడగొట్టాయి. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాలు, పెద్దగా ప్రభావం చూపే అంశాలు లేకపోవడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఫలితంగా నేటి ట్రేడింగ్‌లో సూచీలు పతనమయ్యాయి. సెన్సెక్స్‌ఏకంగా 500 పాయింట్లకు పైగా దిగజారగా.. నిఫ్టీ 166 పాయింట్లు కోల్పోయింది.క్రితం సెషన్ నాటి ముగింపు (71,595.49)తో పోలిస్తే.. ఈ ఉదయం సెన్సెక్స్ 71,722 వద్ద స్వల్ప లాభంతో ట్రేడింగ్‌ను ప్రారంభించింది. అయితే, బ్యాంకింగ్‌తో పాటు ఇతర రంగాల్లో ప్రధాన షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడంతో కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. ఒక దశలో 70,922.57 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. చివరకు 523 పాయింట్లు దిగజారి 71,072.49 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 166.50 పాయింట్లు పతనమై 21,616 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు పెరిగి రూ.83గా ఉంది. ఐటీ, హెల్త్‌కేర్ మినహా దాదాపు అన్నిరంగాల సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. ఎఫ్‌ఎంసీజీ, బ్యాంకింగ్, లోహ, చమురు రంగ సూచీలు 1-4 మేర కుంగాయి. నిఫ్టీలో కోల్ ఇండియా, హీరో మోటార్స్, భారత్ పెట్రోలియం, ఓఎన్జీసీ, ఎన్టీపీసీ షేర్లు నష్టపోగా.. రెడ్డీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్స్, విప్రో, దివిస్ ల్యాబ్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి.

## బీసీల ప్రయోజనాలను నెహ్రూ ఫ్యామిలీ అణచివేసింది

### బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్

హైదరాబాద్,ఫిబ్రవరి12(అక్షరం న్యూస్)

నెహ్రూ నుండి మొదలు పెడితే రాజీవ్ గాంధీ వరకు ఓబీసీ లకి, బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేశారన్నారు బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షిగా మోడీ కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని ఎండగట్టారన్నారు. బీసీల ప్రయోజనాలను నెహ్రూ ఫ్యామిలీ అణచివేసిందని ఆయన మండిపడ్డారు. మోడీ ప్రశ్నలకి రాహుల్ గాంధీ తో సహా ఎవరు సమాధానం చెప్పలేదని, కాంగ్రెస్ అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎస్సీ ఓట్ల కోసం తాపత్రయ పడుతున్నదన్నారు లక్ష్మణ్. మోడీ నీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు అవమానిస్తున్నారని, కర్పూరీ ఠాకూర్,చరణ్ సింగ్, పీవీ నరసింహా రావు కి భారత రత్న ఇవ్వడాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందన్నారు లక్ష్మణ్. రామాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఎందుకు బహిష్కరించింది చెప్పలేదని, హిందువులను ఆ పార్టీ అవమానించిందన్నారు ఎంపీ లక్ష్మణ్. హిందువుల ను, దేవి దేవతలను అవమంచడమే సెక్యులరిజం అని ఆ పార్టీ భావిస్తోందని ఆయన మండిపడ్డారు. అసదుద్దీన్ అసలైన మతతత్వ వాది అని, హిందత్వం కోసం పనిచేస్తున్న ఏ వర్గాలను మోడీ ప్రభుత్వం విస్మరించలేదన్నారు లక్ష్మణ్. %దీ=హా% కేశవ రావు కూడా అయోధ్య రామ మందిరం పై పార్లమెంట్ లో చర్చిస్తే తప్పు పడుతున్నారన్నారు. వీళ్లకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ది చెప్పాలన్నారు. అయోధ్య పర్యాటక, ఆధ్యాత్మిక రంగంగా వెలుగొందుతోందని అన్నారు. రాముడు, రామసేతు మిథ్య అని కాంగ్రెస్ విమర్శలు చేస్తోందన్నారు. హిందువులను, హిందూ దేవుళ్లను విమర్శించడమే కాంగ్రెస్ లౌకిక వాదమని ఆరోపించారు. రాముడు మీద కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కిందని.. త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వం హిందుత్వం కోసం పని చేస్తుందనీ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ విమర్శిస్తున్నారన్నారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక, బస్సు యాత్రలపై ఎన్నికల కమిటీ సమావేశాల్లో చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఎండగట్టడమే లక్ష్యంగా యాత్రలు నిర్వహిస్తామని లక్ష్మణ్ పేర్కొన్నారు.

## నాగర్ కర్నూల్ ఎంపి టికెట్ మల్లు రవికే ఇవ్వాలి

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం భగవంత్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 12(అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మల్లు రవి కే నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి భగవంత్ రెడ్డి పార్టీ అధిష్టానాన్ని కోరారు సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు ఎన్నికల లో ఇచ్చిన మాట ప్రకారం 6గ్యారంటీలు అమలు పరచడం కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకెళు ్తుందని పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ల నాయకత్వం లో నాగర్ కర్నూల్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన తెలిపారు .

## కాంగ్రెస్ పార్టీలో చేరిన చీర్లవంచ ఎంపీటీసీ వనపర్తి దేవరాజ్...

**- కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 12 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ బి ఆర్ ఎస్ నాయకులు,ఎంపీటీసీ సభ్యులు వనపర్తి దేవరాజ్ సోమవారం హైదరాబాద్ లో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు...

ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి.

## ఏఐటీయూసీ పిలుపు..



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 12(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర సోమవారం ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త కార్మిక సమ్మె గోడ పత్రికలను ఎఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయిన రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు నేటికీ పరిష్కరించలేదని అన్నారు. ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలితో అలమటిస్తూ భారత్ 111వ స్థానంలో ఉందని అన్నారు. ఈనెల 16న నిర్వహించే భారత్ బంద్ లో పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ వంగూరు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ఎఐటియుసి వంగూరు గ్రామ నాయకులు గణేష్, కృష్ణయ్య, లక్ష్మయ్య, కమలాకర్, రాజయ్య, అశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జంటను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన వార్డు మెంబర్ ఆలవాల భారతి, దావీదు కుమారుడు భూపతిరావుతో వెంకటమ్మ, గోపాలరావు కుమార్తె దివ్యాకు సోమవారం గ్రామంలో వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకకు గ్రామ విడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, తుమ్మలపల్లి రమేష్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు దొడ్డ వెంకటయ్య, గోవిందు నరసింహారావు, గోవిందు శ్రీనివాసరావు, యల్లంకి వెంకటయ్య, వార్డు మెంబర్ గొడ్ల కాటయ్య, గోవిందు సురేష్, గుమ్మా వలరాజ్, నరసింహారావు, గొడ్ల రాకేష్, రఘు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల...

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** నూతన వధూవరులను తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల ఆశీర్వదించారు. ఆదివారం రాత్రి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు (జివిఆర్), నాగమణి దంపతుల కుమారుడు మనోహర్, పద్మశ్రీల వివాహం ఆర్బీ గార్డెన్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు జడ్పిటిసి దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు దంపతులు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదేవిధంగా వైరా జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ నూతన దంపతులను దీవించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు నాయకులు ఉన్నారు.



# సెల్ ఫోన్ పోతే ఆందోళన వద్దు

**- ఎల్లారెడ్డి సిఐ: రవీందర్ నాయక్**
**- చోరీకి గురైన 13 సెల్ ఫోన్లు బాధితులకు అందజేత**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్: సెల్ ఫోన్ పోయినా చోరీకి గురైనా ఆందోళన చెందవద్దని ఎల్లారెడ్డి సి ఐ రవీందర్ నాయక్ అన్నారు సోమవారం పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రికవరీ చే సిన13 సెల్ ఫోన్ లను బాధితులకు అంద జేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జి ల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు గత వారం చోరీకి గురైన సెల్ ఫోన్ల విషయంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 13 సెల్ ఫోన్ ల ను రికవరీ చేశామని తెలిపారు సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఎటువంటి ఆం దోళనకు గురికావద్దని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా నమోదు చేసుకోవ చ్చుని లేదా నేరుగా పోలీస్ స్టేషన్ లో కం ప్లైంట్ చేసుకోవాలని సూచించారు బాధితు లు ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా దొంగలించ బడిన సెల్ఫోన్ వాడుతున్న వారి సిమ్ ను ట్రాప్ చేసి వారిని పట్టుకోవడం జరుగుతుం దని తెలిపారు బాధితులు తమ విలువైన ఫోన్లను పోగొట్టుకొని ఆర్థికంగా నష్టపోకుం డా ఈ సదుపాయాన్ని సద్వినియోగంచేసు కోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణ ఎస్సై బి మహేష్ నాగిరెడ్డి పేట ఎస్సై టి రాజు లింగంపేట ఎ స్సై చైతన్య రెడ్డి పోలీసు సిబ్బంది తదిత రులు పాల్గొన్నారుద.

# మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:** పద్మశాలీయుల ఆరాధ్యదైవం మార్కండేయ జయంతి సందర్భంగా గణతంత్ర దినోత్సవము వేడుకలలో ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సన్మానం పొందిన,విశిష్ట సేవలకు ప్రశంసాపత్రాలను అందుకున్న పలు శాఖలు, సంస్థలో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులను తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయకాలనిలోని ఆడెపు శారద నిలయంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమం లో సింగరేణి సంస్థ ఆర్జీ3 ఓసి1 సి.హెచ్.పిలో కన్వేయరు ఆపరేటరుగా పనిచేస్తూ ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై ఆర్జీ3 జనరల్ మేనేజరు చే సన్మానించబడిన ఈగ చంద్రయ్య-మల్లేశ్వరి దంపతులను,అలాగే తమ శాఖలో విశిష్ట సేవలకు పాలనాధికారిచే ప్రశంసా పత్రాలు పొందిన పోలీస్ శాఖ ఏఎస్సై శ్రీమతి ఆడెపు శారద-సతీష్ దంపతులు,రామగుండం యన్టీపీసి సంస్థ సబ్ ఇంజనీరు కొలిపాక నగేష్, సబ్ ఆఫీసరు బండి శ్రీనివాస్,టిఎస్ ఆర్టీసి గోదావరిఖని డిపో బస్సు డ్రైవరు బండి శ్రీనివాస్, యన్టీపీసీలో పనిచేసి పదవి విరమణ పొందిన ప్రాథమిక సభ్యులు తాటికొండ శంకర్ లను చేనేత ఖాదీ కండువా కప్పి,మార్కండేయ దైవం ఫోటో జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అధ్యక్షులు సారయ్య మాట్లాడుతూ మార్కండేయ వంశీయులైన పద్మశాలీలందరు ఐక్యతగా ఉంటూ, అన్ని రంగాలలో రాణించాలని,వందలు,వేలసంఖ్యలో పనిచేస్తున్న సంస్థ/శాఖలలో అత్యుత్తమ సేవలందించి మన పద్మశాలీయులు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికవ్వడం గర్వంగా ఉందని అన్నారు. మొదట మార్కండేయ ఫోటోకు పూలమాలతో పూజించి, జై మార్కండేయ స్మరణతో నినాదాలిచ్చిన ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం,కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్,ఆడెపు శారద,సహాయకార్యదర్శి కన్నం తిరుపతి,ఆర్గనైజింగ్ సెక్రటరి గుడిమల్ల సత్యనారాయణ,తాటిపాముల దత్తాద్రి, బొద్దుల శ్రీనివాస్, కార్యవర్గసభ్యులు బండి శ్రీనివాస్, గట్టు రమేష్, ప్రాథమిక సభ్యులు తాటికొండ శంకర్, శివ, రామకృష్ణ, కేయస్ వాసు, స్వప్న, దీప్తి, రిషిత, తదీతరులు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో బీసీలకు మొండి "చెయ్యి"

**-బీసీలు అంటే ఇంత చులకనా..!**
**-బీసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్**

**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం బీసీలను చిన్న చూపు చూస్తూ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో బిసిలకు మొండి చెయ్యి చూపెట్టారని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు. బిసీ లు అంటే సిఎం రేవంత్ రెడ్డికి చులకన భావం ఉందని అందుకే ఈ బడ్జెట్ సమావేశం లో 8 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని మండిపడ్డారు. రాష్ట్రంలో 60శాతం వున్న బీసీ లకు బడ్జెట్ లో 3.4 శాతం మాత్రమే కేటాయించడం బాధాకరమని అన్నారు. అప్పటి పిసీసీ అధ్యక్షులు ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్మా జ్యోతిభాపులే పేరు తో బిసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని ప్రతి ఆర్థిక సంవత్సరానికి 20 వేల కోట్లు కేటాయిస్తామని బిసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొన్నారని అన్నారు. బడ్జెట్ లో మాత్రం మొండి చెయ్యి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవేశ పెట్టిన 8 వేల కోట్ల రూపాయలలో బిసి లకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కి సంక్షేమ పథకాలు కి 3400 కోట్ల బకాయిలు వున్నవని మిగతా కొద్ది నిధులతో బీసీ ల అభివృద్ధి ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల మేరకు 20 వేల కోట్ల రూపాయలు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేస్తున్నాము.



ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నవీన్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు రుద్రవేని సుజిత్ కుమార్, తంగళ్లపల్లి మండల అధ్యక్షులు గౌరు రాకేష్ మరియు నాయకులు నవీన్, శ్రీకాంత్, సిద్దు, ప్రణయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ ఆస్తులు వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లించాలి..

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాల మల్లేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ లోని ముగ్దం భవనంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎన్. బాల మలేష్ మాట్లాడుతూ 1995లో ప్రారంభించిన అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి డిపాజిట్ల పేరుతో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో సుమారు 5000 కోట్ల రూపాయలను వసూలు చేశారని, ఆ డబ్బులతో కొన్ని కంపెనీలను ప్రారంభించారని, స్థలాలు, రిసార్ట్స్ నిర్మించారని తెలిపారు. 2015 సంవత్సరంలో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వకుండా అగ్రిగోల్డ్ మేనేజ్మెంట్ చేతులెత్తేసిందని అన్నారు. మెనేజ్మెంట్ ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నారని, తమ కష్టార్జితాన్ని నష్టపోయామని, మోసపోయామనే బాధతో కొంతమంది డిపాజిట్ దారులు, ఏజెంట్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది డిపాజిట్ దారులు వారిని చేర్పించిన ఏజెంట్ల ఇండ్ల మీద దాడులు చేసి కొట్టారని, డిపాజిట్ దారులు ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రిగోల్డ్ ఆస్తులను జప్తు చేసి బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కానీ ఆచరణలో ఒక ఆంధ్రప్రదేశ్లో తప్ప ఎక్కడ డిపాజిట్ దారులకు డబ్బులు రాలేదని, తెలంగాణ రాష్ట్రంలో




అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ దారులు, ఏజెంట్లు మొత్తం దాదాపు 5 లక్షల మంది ఉన్నారని, వారి మొత్తం డిపాజిట్లు 500 కోట్ల రూపాయల వరకు ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తులు 1000కోట్లకు పైగా ఉంటాయని, అగ్రిగోల్డ్ కంపెనీ మూతబడి ఏడు సంవత్సరాలు గడిచినా తెలంగాణలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కారం కాకపోవడంతో అనేకమంది బాధితులు, ఆత్మహత్యలు చేసుకున్నారు వారి పరిస్థితి హృదయవిదారకంగా ఉన్నాయని అన్నారు. అదేవిధంగా అగ్రిగోల్డ్ ఆస్తులు కొంతమంది ఆక్రమించుకొని వేరే వారికి బదిలీ చేసుకున్నారని, డిపాజిట్లు కూడా ఏమయ్యాయో తెలియని పరిస్థితి నెలకొందని, కోర్టులో కేసులు నడుస్తున్నాయని, అగ్రిగోల్డ్ బాధితులు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల డిమాండ్స్

1) తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, వాటిని వేలం వేసి డిపాజిట్ దారులకు తక్షణమే తెలంగాణ ప్రభుత్వం డబ్బులు చెల్లించి బాధితులను ఆదుకోవాలి.

2) తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి ఉన్నత అధికారులతో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాలి.

3) కంపెనీ ఫౌండర్ డైరెక్టర్, వారి కుటుంబ సభ్యులు, వారి బినామీ పేర్ల మీద ఉన్న సకల ఆస్తులను అటాచ్మెంట్ చేయాలి.

4) అగ్రిగోల్డ్ యాజమాన్యం రియల్ ఎస్టేట్ వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన వారందరికీ రిజిస్ట్రేషన్ చేసి స్వాధీనం చేయాలి.

5) అగ్రిగోల్డ్ మోసాల వల్ల చనిపోయిన కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్ గ్రేసియా చెల్లించాలి. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో అర్థం చేసుకొని అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి మద్దినేని రామారావు, కార్యవర్గ సభ్యురాలు నల్లబోలు సునీత, అనసూర్య, హైమవతి, లక్ష్మి, రాజకుమారి, రాజు, పావనరావు, గోపి, క్రిష్ణారావు, సుధాకర్, నాగేశ్వరరావు, పి.పూర్ణ, ఎస్.డి.పాషా, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐఆర్ ఉమ సాగర్**



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- వెల్గటూర్ మండలం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా ఆర్ ఉమ సాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నుంచి బదిలీపై వచ్చానని మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## తల్లాడలో ఘనంగా టీపీసీసీ అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్ జన్మదిన వేడుకలు..



**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధికార ప్రతినిధి, స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం తల్లాడలో యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాయాదవ్ యూత్ ఆధ్వర్యంలో వాకధాని రామకృష్ణ యాదవ్, తల్లాడ మండల బీసీ సంఘం అధ్యక్షులు చల్లా కృష్ణ కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ లోకేష్ యాదవ్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేసిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉన్నత పదవి దక్కుతుందని ఆకాంక్షించారు. అనంతరం వారు ఫోన్ ద్వారా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ సంఘం అధ్యక్షులు రాచబండి లక్ష్మణ్ రావు, ఆదినారాయణ, చల్లా నరసింహారావు, దరగయ్య, వంశి యాదవ్, చందు, వెంకటకృష్ణ, రామకృష్ణ, తిరుపతిరావు, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన కల్పించాలి..

**- రోడ్డు భద్రతా చైతన్య రథాన్ని జండా ఊపి ప్రారంభించిన..(జిల్లా వి.పి కలెక్టర్ గౌతమ్**



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం కలెక్టర్, మధిర పట్టణం రెడ్డి గార్డెన్స్ వద్ద జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2024 పురస్కరించుకుని, రోడ్డు భద్రతపై కళాజాత బృందం ద్వారా ప్రచారం చేపట్టి, ప్రజల్లో అవగాహనకు ఏర్పాటుచెందిన రోడ్డు భద్రతా చైతన్య రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ బి. శంకర్, మధిర తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సరస్వతి అమ్మవారికి సామూహిక అభిషేకాలు



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):** శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా 3వరోజు సోమవారం జ్ఞానసరస్వతి అమ్మవారికి సామూహికంగా సుగంధద్రవ్య పంచామృత అభిషేకాలు వేదమంత్రో చరణాలమధ్య కనుల పండుగగా నిర్వహించారు. వేద బ్రాహ్మణులు అర్చక బృందంచే గాయత్రి హోమంను నిర్వహించారు. వివిద ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా భక్తులచే అమ్మవారికి పంచామృత అభిషేకం సుగంధ ద్రవ్యాలతో సామెత అభిషేకాలలో భక్తులు పాల్గొన్నారు.అమ్మవారిని భక్తితో కొలిచిన వారికి ఐశ్వర్యాలు సుఖసంపదలు వెల్లివిరుస్తాయని ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ అన్నారు. అనంతరం నవగ్రహ కలశ పూజలు,సహస్ర కుంకుమార్చన,అష్టోత్తర పూజలు నిర్వహించారు. మంగళవారంనాడు జ్ఞాన సరస్వతి దేవాలయంలో ప్రత్యేకంగా గురుదత్తాత్రేయ హెూమం మరియు చండియాగమును వేద పండితులు పట్నం సురేష్ శర్మ గారిచే ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురుబలం,పొందుటకు,శత్రు వినాశనానికి,ఐశ్వర్య అభివృద్ధికి అమ్మవారి కృపాకటాక్షాలు పొందుటకు ఈ ప్రాంతంలోని భక్తులు చండీయాగంలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు. భక్తులందరికీ ప్రతిరోజు అన్నప్రసాద పంపిణీ అందుబాటులో ఉందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆలయచైర్మన్ ఆకారపు విశ్వనాథం,ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య,కమిటీ సభ్యులు దొడ్ల నారాయణ్ రెడ్డి,ఇందుమతి,శివశంకర్,వరలక్ష్మి,చంద్రకళ,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ ప్రత్యేక అధికారికి సన్మానం

**కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):** మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో రాజు ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మూల కరుణాకర్ గౌడ్ సోమవారం శాలువాతో సన్మానించారు.



# ఎములాడలో ఆటో నడిపిన బండి...!





**- కాళేశ్వరంపై దాగుడు మూతలెందుకు?**
**- సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదు?**
**- రూ.లక్ష కోట్ల ధనాన్ని కేసీఆర్ దుర్వినియోగం చేశారని చెప్పారు కదా?**
**- కేసీఆర్ కుటుంబ ఆస్తులను జప్తు చేసే దమ్ముందా?**
**- కాంట్రాక్టర్ ను బెదిరించి తన బంధువుకు సబ్ కాంట్రాక్ట్ ఇప్పించిన మేధావిపై చర్య తీసుకునే దమ్ముందా?**
**- కాంగ్రెస్ సర్కార్ కు బండి సంజయ్ సవాల్.**
**- సంజయ్‌ను సన్మానించిన వేములవాడ ప్రెస్ క్లబ్.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 12 (అక్షరం న్యూస్):**దకాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దాగుడుమూత ఆట ఆడుతున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ కుటుంబం దుర్వినియోగం చేసిందని పదేపదే చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా సవాల్ విసిరారు. "కాళేశ్వరం ప్రాజెక్టువల్ల రూ.లక్ష కోట్ల ప్రజాధనం వృధా అయ్యిందని మీరే పదేపదే అన్నారు కదా... మరి కేసీఆర్ కుటుంబ ఆస్తులను జప్తు చేసుకునే దమ్ముందా? ఆ కుటుంబ ఆస్తుల నుండి లక్ష కోట్ల ధనాన్ని స్వాధీనం చేసుకునే సత్తా ఉందా?"అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు అక్రమాలు, అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు అడగడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడానికి స్వయం ప్రకటిత అపర మేధావే(మాజీ ఎంపీ వినోద్ కుమార్) కారణం. ఎల్ అండ్ టి సంస్థను బెదిరించి తన బంధువుకు సబ్ కాంట్రాక్ట్ తెచ్చుకున్నారు. వాళ్లు చేసిన నాసిరకం పనులవల్లే ఈరోజు కాళేశ్వరం మనుగడే ప్రశ్నార్థకమైంది"అని మండిపడ్డారు. దీనికంతటికీ కారణమైన స్వయం ప్రకటిత మేధావితోపాటు కేసీఆర్ పై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకుని నిజాయితీని నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. అంతకుముందు బండి సంజయ్ ను ఆటో డ్రైవర్లు కలిసి తమ సమస్యలను మొరపెట్టుకున్నారు. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంవల్ల తమ ఆటోలకు గిరాకీ పడిపోయిందని, తద్వారా బతుకుదెరువే ప్రశ్నార్థకమైందని వాపోయారు. ఆటో డ్రైవర్లకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చిన బండి సంజయ్ కొద్దిసేపు ఆటో నడిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ తదితరులను ఆటోలో ఎక్కించుకుని కొద్దిదూరం ఆటో నడపడం గమనార్హం. అనంతరం ఎములాడ టౌన్ లో పాదయాత్ర చేస్తున్న బండి సంజయ్ ను కోరుట్ల బస్టాండ్ సమీపంలో స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మణ్ సహా కమిటీ సభ్యులు బండి సంజయ్ ను కలిశారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నిధులను మంజూరు చేసిన సంజయ్ కు ధన్యవాదాలు తెలుపుతూ శాలువా కప్పి సన్మానించారు. ప్రెస్ క్లబ్ ను సందర్శించాలని కోరగా... పాదయాత్రలో ఉన్నందున రాలేనని.. మరోసారి తప్పకుండా ప్రెస్ క్లబ్ ను సందర్శిస్తానని మాట ఇచ్చారు.



# యస్.బి.ఐ.టి.లో ప్రాంగణ నియామకాలకు 51 మంది ఎంపిక..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** ప్రముఖ బహుళజాతి కంపెని "టి.వి.యస్. సుందరం" తమ కళాశాలలో సోమవారం ఆపరేటింగ్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 51 మంది విద్యార్థులు ఎంపికైనట్లు యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా కంపెనీ నిర్వహించిన పలు పరీక్షలలో మొత్తం 128 మంది విద్యార్థులు పాల్గొనగా మొదట దశకు 71 మంది ఎంపికైనట్లు, తుది మౌకిక పరీక్షలో 51 మంది ఉద్యోగార్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 240 లక్షల రూపాయల వేతనం లభిస్తుందని ఆయన వెల్లడించారు. అదే విదంగా విద్యార్థుల అభీష్టం మేరకు ఆయా రంగాలలో యాజమాన్యం తర్ఫీదును కూడా అందిస్తునట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొ ని వృద్ధిలోకి రావాలని సూచించారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి మాట్లాడుతూ యాజమాన్యం అందించిన శిక్షణల వల్ల గత విద్యా సంవత్సరంలో 291 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్స్ సాధించగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 135 మంది వివిధ ఉద్యోగాలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్స్ సాధించటానికి కృషి చేసిన అధ్యాపకులకు తమ టి.పి.ఒ. విభాగానికి ఆమె అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా" జి రాజ్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం స్థాపించబడిన ఇటువంటి కంపెనీ తమ కళాశాలలో ప్రాంగణ నియామకాలు నిర్వహించటం గర్వకారణం అన్నారు. కోర్ బ్రాంచ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 51 మందికి ఉపాధి అవకాశములు కల్పించడం అరుదు అని, యాజమాన్యం విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తుకు కృషి చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్, జి. రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# అపోహలు వీడండి..అవయవ దానంకు ముందుకు రండి..!




**- సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల పిలుపు.**
**- అవయవ దానం ఆవశ్యకతపై అవగాహన సదస్సు.**
**- స్పందించి ప్రతిజ్ఞ చేసిన పలువురు.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:** అపోహలు వీడి నేత్ర, అవయవ,దేహదానాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు పిలుపునిచ్చారు. గోదావరిఖని మార్కండేయ కాలనీ లో సోమవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, దేహ దానం ఆవశ్యకతపై వారు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడారు.నేత్ర, అవయవ, దేహ దానాలపై సదాశయ ఫౌండేషన్ విస్తృతంగా అవగాహన కల్పిస్తుందన్నారు. ప్రజల్లో మంచి స్పందన వస్తున్నప్పటికి, ఇంకా ఎక్కువగా అవగాహన రావాల్సిన అవసరం ఉందన్నారు.మనం మరణించినా నేత్రదానంతో ఈ లోకాన్ని మళ్ళీ చూసే అవకాశం దక్కుతుందని,ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించ వచ్చన్నారు. అమ్మ జన్మనిస్తే,అవయవ దాత పునర్జన్మ ఇస్తాడన్నారు.దేహదానం చేసి వైద్య విద్యార్థుల పరిశోధనకు దోహదపడాలని కోరారు. ఈ సదస్సుకు హాజరైన పలువురు అప్పటికప్పుడు స్పందించి నేత్ర దానం చేయడానికి ముందుకు వస్తున్నట్లుప్రకటించారు వారందరితో ప్రతిజ్ఞ చేయించి,వారికి సుదాశయ డోనర్ కార్డులను అందజేదారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ఏఎస్సై శారదా, సతీష్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్ తోపాటు పలు సంస్థల ప్రతినిధులు స్వప్న, దీప్తి, రిషిత, తాటిపాముల రమేష్, కన్నం తిరుపతి, ఈగ చంద్రయ్య, మల్లేశ్వరి, కొలిపాక నగేష్, బండి శ్రీనివాస్, తాటికొండ శంకర్ పాల్గొన్నారు.



# ఓయూలో మెగా రక్తదాన శిబిరం





**- ఓయూ విద్యార్థులు డాక్టర్ లోకేష్ కు ఘన సన్మానం**

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** టి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ మెంబర్ స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఉస్మానియా విద్యార్థులు, నిరుద్యోగులు, యువకుల ఆధ్వర్యంలో తల సేమియాతో, రక్తహీనతతో బాధపడే వారికోసం భారీ రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి డాక్టర్స్, టీం వారితో రక్త సేకరణ జరిగింది. . ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున విద్యార్థులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.ఎంతోమంది విద్యార్థులు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లోకేష్ యాదవ్ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థి నాయకులు, ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు లోకేష్ యాదవ్ కు గజమాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వికాస్, శ్రీనివాస్ యాదవ్, రామచంద్ర యాదవ్, లెనిన్, శ్రావణ్, వినోద్, మనోహర్, శంకర్ యాదవ్, అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఆర్జిదారుల ఫిర్యాదులు పరిష్కారానికి కృషి

**- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి12,(అక్షరం న్యూస్):** 0ప్రజావాణి కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై అర్జీదారులు అందించిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సోమవారం బెల్లంపల్లి రాజన్న మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఆ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు.జిల్లాకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఆ తరుణంలో మందమర్రి మండలంలోని అమరవాది గ్రామానికి చెందిన కొక్కుల వీరస్వామి తాను రిజిస్ట్రేషన్ ద్వారా గర్మిళ్ల శివారులో భూమి కొనుగోలు చేశానని,విక్రయ వ్యక్తి వారసులు తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టులో కేసు నమోదు చేశారని ఆ విషయమై సమగ్ర విచారణ జరిపి ఆయనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ తాజ్ బాబా తనకు ఒర్రెగడ్డబస్తీలో ఉన్న షాపు,స్థలం కెసిఆర్ పార్కు ఏర్పాటులో పోయిందని,మరొకచోట స్థలం కేటాయించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి పట్టణానికి చెందిన బాద్రపు కమల తమ కుటుంబ పెద్ద పేరిట కన్నాల శివారులో గల భూమిని విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.కన్నెపల్లి మండలం నాయకంపేట,ఆనందాపూర్ గ్రామ రైతులు మండలంలోని మెట్పల్లి శివారులో తమ గ్రామాల నుంచి రహదారి లేదని,గతంలో ఉండే ఎడ్ల బాటను దున్ని సాగు చేసుకోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ రహదారి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మంచిర్యాల పట్టణంలోని జాఫర్నగర్కు చెందిన ఫరీదాబేగం తాను గత 7 సంవత్సరాలుగా మైనార్టీ గురుకుల పాఠశాల-మంచిర్యాలలో వంట సిబ్బంది పని చేశానని,అనారోగ్య కారణాల వలన ప్రస్తుతం పని చేయలేకపోతున్నానని ఆమెకు ఏదైనా వసతి గృహం /వైద్య కళాశాలలో స్వీపర్గా పని కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన సముద్రాల సునీల్ తన దరఖాస్తులో సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో జిల్లా చరిత్రను తెలిపే విధంగా మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు.మంచిర్యాల పట్టణానికి చెందిన కాంపెల్లి రజిత తాను ఇంటర్ పూర్తి చేశానని,నిరుపేద దివ్యాంగురాలినని ఆమె పిల్లల పోషణ కొరకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.తాండూర్కు చెందిన నూన్సావత్ చిరంజీవి తన తండ్రి పేరిట ఉన్న పోడు భూమి పట్టాను ఆయన మరణించినందున తన తల్లి పేరిట మార్చాలని అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి పట్టణంలోని పెద్దనపల్లి ప్రాంతానికి చెందిన పెంద్యం వనిత తాము నివాసం ఉన్న ఇంటి ముందు లీక్ అయి దుర్వాసన రావడం వలన తాము అనారోగ్యానికి గురవుతున్నామని సంబంధిత విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆనాటి ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఆ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమ్మన్న మీ సేవలు సమాజానికి కావాలన్నా...



- మంద ప్రవీణ్ కుమార్...

**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:**-అన్నా అంటే నేనున్నానంటూ భరోసానిచ్చే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ సేవలు ఈ సమాజానికి మరెన్నో కావాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి మంద ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం నాడు మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడారు.. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే గుణం మిన్న అన్న మదర్ థెరిస్సా అన్న మాటలను బలంగా నమ్ముతూ పేదల పక్షాన నిలుస్తూ వారి కష్టాలలో భాగస్వాములై ప్రతి నిరుపేద కుటుంబానికి భరోసానిచ్చే సమ్మి గౌడ్ సేవలను కొనియాడారు.అడగందే అమ్మయినా అన్నం పెట్టదని కష్టం వచ్చిందంటే చాలు అడగకుండానే సమ్మి గౌడ్ సేవలు ఆ కుటుంబానికి అందుతాయని అన్నారు. ఎంతోమంది సుసంపన్నులు శ్రీమంతులు ఉన్న నలుగురికి సహాయం చేయాలని ఎరుగరు అలాంటి వారికి మనలో ఒకడు మనందరిలో ఒకడై అందరికీ ఆదర్శంగా సమ్మి గౌడ్ నిలుస్తున్నాడని తెలిపారు.సమ్మన్న నాయకుడు కాదని సమాజానికి సేవకుడని ఇలాంటి వారు రాజకీయాలలో ఏదైనా పదవిని చేపడితే నిరుపేదల కష్టాలు తొలగి పోతయనడంలో అతిశయోక్తి లేదన్నారు.సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు పట్టణ కేంద్రాలకే పరిమితం కాకుండా నేడు పల్లెల బాటపట్టి పరజిల్లుతున్నాయని తెలిపారు.సామాన్యుడు సేవ గుణం కలిగిన సమ్మన్నకు రాజకీయాలలో పరంగేట్రం చేస్తే పార్టీలకతీతంగా మనమందరం మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ ఎస్ఎపి



**- ఎస్ఎపి విభాగ అధిపతి సాగరిక బోస్లు**
**- ఇంజనీరింగ్ కళాశాలతో ఎస్ఏపి ఎడ్యునెట్తో చారిత్రాత్మక ఒప్పందం**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్:** దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ ఎస్ఎపి ఎస్ఎపి విభాగ అధిపతి సాగరిక బోస్లు అన్నారు..మారుమూల ప్రాంతమైన మంథని ఇంజనీరింగ్ కాళాశాలతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఉద్యోగాలు పొందడం కన్నా ఉద్యోగాలు కల్పించే స్థాయికి విద్యార్థులను తీసుకెళ్లడమే శిక్షణ ధ్యేయమన్నారు. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ ...స్కిల్ అండ్ నాలెడ్జ్) సహకారంతో ఎస్ఎపి ఎడ్యునెట్తో సోమవారం చారిత్రాత్మక ఒప్పందం చేసుకుంది. టాస్క్ సిఇఓ శ్రీకాంత్ సింహ సమక్షంలో మంథని కళాశాల ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్రెడ్డి, ఎస్ఎపి డైరెక్టర్ ఆశీష్అరోరా విద్యార్థుల కరతాళధ్వనుల మధ్య ఎంవోయులపై సంతకాలు చేసి ఒప్పందాలను మార్చుకున్నారు. ఇట్టి ఒప్పందం 31 మార్చి 2027 వరకు ఉంటుంది. కళాశాలలో చదివే విద్యార్థులకు ఒప్పందం క్రింద ఉద్యోగాలకై శిక్షణ ఇవ్వడం, ఉద్యోగాలను కల్పించే ఎంటర్ప్రెన్యూర్లో తయారు చేయడమే లక్ష్యంగా ఎస్ఎపి పనిచేస్తుంది. తెలంగాణ వ్యాప్తంగా 15 కేంద్రాలను టాస్క్ ఎంపిక చేయగా ఇందులో మంథని ఇంజనీరింగ్ కళాశాల ఒకటి కావడం గమనార్హం. సెమినార్ హాల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గోన్న శ్రీకాంత్ సింహ, ఎస్ఎపి విభాగ అధిపతి సాగరిక బోస్లు మాట్లాడుతూ దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ ఎస్ఎపి అన్నారు. మారుమూల ప్రాంతమైన మంథని ఇంజనీరింగ్ కాళాశాలతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఉద్యోగాలు పొందడం కన్నా ఉద్యోగాలు కల్పించే స్థాయికి విద్యార్థులను తీసుకెళ్లడమే శిక్షణ ధ్యేయమన్నారు. ఉద్యోగాలు దక్కించుకునేందుకుకావాల్సిన స్కిల్స్ను నేర్పుతూనే మరో వైపు ఉద్యోగాలిచ్చే ఎంటర్ప్రెన్యూర్స్ తయారు చేయడమే లక్ష్యంగా ఎస్ఎపి శిక్షణ ఇస్తుందన్నారు. పేదవిద్యార్థులను ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు.మారుమూల ప్రాంతంలోని మంథని ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేసుకున్నామన్నారు. ఇలాంటి శిక్షణ బయట పొందాలంటే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని, మంథని ఇంజనీరింగ్ విద్యార్థులు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా శిక్షణ పొంద వచ్చు అన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు కళాశాలలో ప్రత్యేకమైన ల్యాబ్ ఏర్పాటు జరుగుతుందన్నారు. తర్ఫీదు పొందిన శిక్షకులతో ఆఫ్లైన్, ఆన్లైన్ ద్వారా శిక్షణ ఇస్తారన్నారు. మిషన్లర్నింగ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇంటెర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటి, ఎంటర్ప్రైజెస్ రిసోర్స్ ప్లానింగ్, ఎంప్లాయిబిలిటి స్కిల్స్ కోర్సులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులకు టెక్నికల్ ట్రైనింగ్ 80 గంటలు, కేసు స్టడీ 10 గంటలు, తృతీయ విద్యార్థులకు 80, 20, ఎంప్లాయిబిలిటి స్కిల్స్ 20 గంటలు, ఫైనలియర్ విద్యార్థులకు 40, 60, 20 గంటలు శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఏకాగ్రతతో శిక్షణ పొందాలని, లాజికల్గా ఆలోచిస్తూ ముందుకు సాగాలన్నారు. రెండు సంస్థలు చేసుకున్న ఒప్పందం భవిష్యత్తులో విజయవంతం అయ్యేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల విభాగాల అధిపతులు ఆర్ దుర్గారావ్ (ఇఇఇ), రాంనరేష్ (సిఎస్ఇ), ఆఫీసు సూపరింటెండ్ రవికుమార్, టాస్క్ రిలేషన్షిప్ మేనేజర్ గంగాప్రసాద్, ఎస్ఎపి ప్రోగ్రాం మేనేజర్ ప్రదీప్తి, ఎడ్యునెట్ ప్రతినిధులు రవీందర్ బిదన్, ప్లేస్మెంట్ సేల్స్ ఇంచార్జ్ కావ్య,షేక్ వాహబ్ విద్యార్థులు పాల్గోన్నారు.

## చలో నల్గొండ ఎంపీ నామ పిలుపు..



**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** కృష్ణా నదీ జలాల పై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ని నిరసిస్తూ కేసీఆర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఛలో నల్గొండ భారీ బహిరంగ సభ కు భారీ ఎత్తున తరలివచ్చి, విజయవంతం చేయాలని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలకు , ఉమ్మడి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్ లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టని పేర్కొన్నారు.మన నీళ్లు, మన హక్కుల కోసం కేసీఆర్ నాయకత్వంలో కలిసి పోరాడడానికి ఉవ్వెత్తున కడలి తరంగమై కదలి రావాలని నామ కోరారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ఖమ్మం విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ..



**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలోని ముస్తాఫా నగర్ డా.చక్రీస్ విద్యాలయం విద్యార్థులు ములుగు జిల్లా ఏటురునాగారంలో జరిగిన 6వ రాష్ట్ర స్థాయి షోటోకాన్ కరాటే ఛాంపియన్ షిప్ లో కటా, కుమితీ లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.సి.హెచ్.వి.ఎన్ చారీ మాట్లాడుతూ..కరాటే లాంటి క్రీడల వల్ల మానసిక ఒత్తిడి నుండి బయటపడటంతోపాటు , ఆత్మస్థైర్యం పెరుగుతుందని అందుకే మా స్కూల్ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాము అని ముఖ్యంగా కరాటే మాస్టర్ వీరన్న మంచి శిక్షణ ఇస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డా.సి.హెచ్.ఆర్.బి.చక్రధర్,ప్రిన్సిపాల్ సి.హెచ్.లక్ష్మి మరియు తల్లి తండ్రులు గెలుపొందిన విద్యార్థులను ప్రశంసించారు.

## గృహజ్యోతి అర్హులు విద్యుత్తు అధికారుల కు సహకరించాలి

**- విద్యుత్ ఎ ఈ: సత్యనారాయణ**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:** ఎన్నికల సమయంలో కాం గ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగం గా గృహ జ్యోతి పథకం అమలుకు విద్యు త్ అధికారులు కసరత్తును వేగవంతం చే శారు ఇందులో భాగంగా సోమవారం ఏ ఈ సత్యనారాయణ పట్టణ కేంద్రంలోని న్యూ ఆబాదిలో విద్యుత్ అధికారులు చేపట్టిన విద్యుత్ మీటర్ల అనుసంధాన ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయనమా ట్లాడుతూ విద్యుత్ అధికారులు అర్హులైన విద్యుత్ వినియోగదారుల ఇండ్లకు వచ్చిన ప్పుడు అధికారులకు సహకరించి తమ వి ద్యుత్ కనెక్షన్ నెంబర్ ఆధార్ కార్డు రేషన్ కార్డు సెల్ నెంబర్ ను ఆన్లైన్లో అనుసంధా నం చేసుకోవాలని సూచించారు ఎల్లారెడ్డి మండల కేంద్రంలో మొత్తం 11550 గృహ విద్యుత్తు కలెక్షన్లు ఉండగా నేటి వరకు 39 00 మీటర్ల అనుసంధాన ప్రక్రియ జరిగింద ని ఈనెల15 వరకు పూర్తిస్థాయిలో అను సంధాన ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నా రు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఫో ర్ మెన్ గంగాధర్ లైన్మెన్ లక్ష్మీనారాయణ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోడి భవ్య యాదవ్ విగ్రహావిష్కరణ సంస్కరణ సభ





**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్:** మండలంలోని బుధరావుపేటలో ఫిబ్రవరి 3 తారీఖున భువన గిరి ఎస్సీ హాస్టల్ జరిగిన భవ్య యాదవ్, వైష్ణవి ల మరణం ప్రభుత్వం ఆరోపిస్తున్నట్లు అధి అత్మ హత్య కాదు అధి హత్యా అని ఈ మరణాల పై జ్యుడిషియల్ విచారణ జరిపించి అందుకు బాధ్యులైన హాస్టల్ వార్డెన్ శైలజ రెడ్డిని , డ్రైవర్ ఆంజనేయులు ,వంట మనిషి సుజాత, పిటి ప్రతిభ టీచర్ లను శిక్షించాలని కోరుతూ , బాధిత కుటుంబాలకు కోడి భవ్య యాదవ్ వైష్ణవి ల కుటుంబాలకు 50 లక్షల రూపాయల తో పాటు కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ,ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ, భవ్య యాదవ్ విగ్రహావిష్కరణ సంస్మరణ సభలో ప్రజా సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు బంధు మిత్రులు కోరారు . ప్రభుత్వం పట్టించు కొని యెడల బాధిత కుటుంబాలను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు వాసు కె యాదవ్ అధ్యక్షతన జరిగిన

ఈ కార్య క్రమంలో ఆల్ ఇండియా ఓబీసీఆల్ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, స్వాతంత్ర సమర యోధుల సంఘం అధ్యక్షురాలు వనితక్క , ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ రామ్ యాదవ్,భరతక్క, జ్యోతి అక్క . అరుణ అక్క చపర్తి కుమార్ గడ్డె , సిద్ధిరాజ్ యాదవ్, ప్రజా ఫ్రంట్ నాయకులు జనగాం కుమార్ , రమక్క . అనితక్క భవ్య తల్లితండ్రులు లలిత , కృష్ణ బుధారావు పేట మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ మౌలానా,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు..

- ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి - సరిత..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** ఖమ్మం : త్రీ టౌన్ ప్రాంతంలోని రంగనాయకుల గుట్ట ఆవరణలో శివ నాగేంద్ర స్వామి ఆలయంలో మార్కండేయ జయంతి సందర్భంగా అభిషేకాలు , అర్చనలు నిర్వహించారు . అనంతరం మార్కండేయ పూజ జరిపించారు . ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళీ – సరిత దంపతులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాధ వితరణ చేశారు .ఈ కార్యక్రమంలొ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , బొమ్మ రాజేశ్వరరావు , పెండెం జనార్ధన్ , బండారు శ్రీనివాసరావు , రచ్చ శ్రీను , దుస్సా సత్యనారాయణ , పిల్లలు మరి కొండలరావు , ఇంజమూరు సంధ్యారాణి , పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రమ్ , రచ్చ శ్రీనివాసరావు , గుడ్ల శ్రీను , పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో.. భక్త మార్కండేయ జయంతి వేడుకలు



**కరీంనగర్ తిమ్మాపూర్ ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):** పద్మశాలీల కులదైవం శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను సోమవారం పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మార్కండేయ ఆలయంలో గణపతి పూజ, ధ్వజారోహణ, హోమం, పూర్ణాహుతి, శత కుంభాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముల్కనూరు సమ్మక్క సారలమ్మ జాతర వేలం పాటలు

- వేలం ద్వారా రూ.4 లక్షల 42 వేల ఆదాయం



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 12 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ఈ నెల 21 నుండి 24 వరకు జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతర వేలం పాటలు సోమవారం నిర్వహించారు. వేలం పాటల ద్వారా రూ.4 లక్షల 42 వేల ఆదాయం సమకూరినట్లు జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి తెలిపారు. జాతరలో కొబ్బరికాయలు అమ్ముకోవడానికి రూ.1,16,000, ప్రత్యేక దర్శనం టికెట్లు రూ.1,35,000, బెల్లం సేకరణ రూ.50,000, లడ్డు, పులిహోర అమ్ముకునేందుకు రూ .1,01,000, జాతరలో కోళ్లు అమ్ముకునేందుకు రూ.40,000 టెండర్లు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి మాట్లాడుతూ నేటి నుండి జాతరకు సంబంధించిన పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాతరలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో కొత్తకొండ ఆలయ ఈవో కిషన్ రావు, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాడుగుల గోపి, శ్రీ రామోజు సమ్మయ్య, గుడికందుల రాజు, సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు సరిపడా బస్సులు నడపండి: టిడిపి



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:** తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా కొలిచే వనదేవతలు మేడారం సమ్మక్క సారలమ్మ తల్లి మహా జాతర ఈనెల 21,22,23,24 వ తేదీ వరకు సమ్మక్క సారలమ్మ తల్లి మహా జాతర,రామగుండం నియోజకవర్గంలో జరగు సమ్మక్క జాతరల కు సరిపడా బస్సులు నడుపాలని రామగుండం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పక్షాన సోమవారం రాష్ట్ర పార్టీ కార్యదర్శి,సింగరేణి కాలరీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండల ఆధ్వర్యంలో గోదావరిఖని ఆర్టీసీ డిఎం కి విజ్ఞప్తి చేశారు. గోదావరిఖని నది వద్ద జాతర కొరకు,అదేవిధంగా మేడారం మహా జాతరకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు.జాతరకు ఆర్టీసీ వారు సహకరించి ప్రజల సౌకర్యార్థం బస్సులు నడపాలని కోరారు. నిమ్మకాయ ఏడుకొండలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంది చంద్రయ్య టిఎన్టియుసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు సల్ల రవీందర్ టిఎన్టిసి నాయకులు పెగడపల్లి రాజనర్సు టిఎన్టిసి అండ్ సింగరేణి కాలర్స్ లేబర్ యూనియన్ కోశాధికారి బక్కిం వీరేందర్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కంది చందు పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టిసి వైస్ ప్రెసిడెంట్ సుందిళ్ల స్వామి ఎస్సీ సెల్ టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనర్‌గా ఎం.శ్రీనివాస్ నియామకం



**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి12,(అక్షరం న్యూస్ ):** రామగుండం పోలీస్ కమిషనర్ గా ఎం.శ్రీనివాస్ లను ప్రభుత్వం నియమించింది.ఆ మేరకు సోమవారం రాత్రి రాష్ట్ర వ్యాప్తంగా 12 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు.కాగా వారిలో 2006 బ్యాచ్ కు చెందిన సిఐడి విభాగంలో డీఐజీగా పనిచేస్తున్న శ్రీనివాస్ పోలీస్ అధికారిని రామగుండం పోలీస్ కమిషనర్ గా బదిలీతో నియమించారు.దాంతో ఇదివరకు ఇక్కడ సిపిగా పనిచేసిన రేమా రాజేశ్వరి ఇటీవలనే బదిలీ అయిన విషయం తెలిసిందే.

# పర్వుల్ డిఎన్ఏ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు 5వేలు చొప్పున పంపిణీ





**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో పర్వుల్ డిఎన్ఏ సొసైటీ వారి సహకారంతో ద్వారకా నగర్ కు చెందిన నిరుపేద మహిళ భవానీకి వైరా ప్రాథమిక పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో చిత్తలూరు శ్రీనివాసరావు, డాక్టర్ సుధా దంపతులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం 28 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కొక్కరికి 5వేలు రూపాయలు చొప్పున 1,40,000 చెక్కులను తల్లిదండ్రుల సమక్షంలో పంపిణీ చేశారు. అనంతరం వారు వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులో బాగా రాణించాలని తద్వారా తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టపడి ఇష్టంగా చదువుకోవాలని జీవితంలో స్థిరపడిన అనంతరం కన్నతల్లి మాతృభూమిని మరవరాదని అన్నారు. మరొక కార్యక్రమంలో ఉన్నత పాఠశాల యందు పోడియంను ప్రధానోపాధ్యాయులు మాధవరావు కు అందజేసినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, సొసైటీ కార్యదర్శి చౌడవరపు కవిత, ఉపాధ్యక్షులు చోడవరపు బద్రి నారాయణ, తాడికొండ రాము, పాలేటి హరి, ఆదోని సురేష్ కుమార్, గజ్జల భాస్కర్, గెజిటెడ్ హెడ్మాస్టర్ రాయల శ్రీనివాసరావు, దొడ్డ వరప్రసాద్ ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయలు సరస్వతి, సైదులు, లక్ష్మి,, ఐ ఈ డి ఉపాధ్యాయులు రవి, అజిత తల్లితండ్రులు రాము, భాస్కర్ తదితరులు పాల్గొని చిత్తలూరి శ్రీనివాసరావు, సుధాలను అభినందించారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 12 :** దేశవ్యాప్తంగా ఈనెల 16 తారీకున జరుగుతున్న దేశవ్యాప్త బందును జయప్రదం చేయాలని మండల ఆటో స్టాండ్ వద్ద కరపత్రం ఆవిష్కరణ చేశారు,ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ అంగడి బజార్లో షాప్ టు షాప్ కరపత్రం పంపిణీ చేస్తూ అందరూ బందులో పాల్గొనాలని ఆయన ఆటో కార్మికులను అన్నిరంగాల ప్రజలను కోరారు.దేశంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం దానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ గత తొమ్మిద సంవత్సరాల 10 నెలల కాలంలో కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికుల మేలు చేసేటటువంటి కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా తీసుకువచ్చారని వాటి వల్ల యావత్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లిందని వెంటనే ఆ కోడులను రద్దు చేయాలని దేశంలో పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరల తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంటులో వామపక్షాలకు వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కూడా ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నది . కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకానికి బడ్జెట్ తగ్గించారు ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారు ప్రతి వ్యక్తికి వందరోజుల పరిధినాన్ని 200 పెంచాలని ఎలాంటి కొలతలు లేకుండా రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలని అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని విద్యుత్ చట్టం ద్వారా విద్యుత్ రంగా ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలని డిమాండ్ చేశారు పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16వ తేదీన జరిగే భారత్ బంద్ లో అందరు పాల్గొనాలని కోరారు . కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కడారి ఐలయ్య, కెవిపిఎస్ మండల నాయకులు సాగ సాంబరాజు, ఆటో కార్మికులు గడపక నరసయ్య, దేగల బాబు,అల్లిబిల్లి సుధాకర్,ఎడ్ల భాస్కర్,ఆరూరి జనార్ధన్ ,దేగల యాదగిరి, మాదారపు దావీద్, దుబ్బాక పరశు రాములు, గొంగళ్ళ కృష్ణ, మేర బోయిన బిక్ష పతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు స్థానచలనం ఎప్పుడు...?



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్:** గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషిస్తారు.గ్రామాలు అభివృద్ధి చెందాలన్న.. గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడాలన్న పంచాయతీ కార్యదర్శులది ప్రముఖమైన పాత్రే అని చెప్పాలి. అలాంటి సెక్రటరీలు.. ఒకే మండలంలోనే తిష్ట వేసుకొని కూర్చుంటున్నారు.ప్రభుత్వం.. వారిని బదిలీ చేయకపోవడంతో.. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులతో కలిసి జతకట్టి దోపిడికి తెరలేపుతునట్టుగా తెలుస్తోంది.మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి కేసముద్రం మండలంలో 40గ్రామ పంచాయతీలు ఉన్నాయి.రెండు గ్రామాలు పాతతండ,గాంధీనగర్ మినహా.. మిగతా అన్ని గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.గత ప్రభుత్వం.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయడంతో.. ఇప్పుడు వారు పర్మినెంట్ ఉద్యోగులుగా మారారు.ఇక గత కొన్ని ఏండ్లుగా... పంచాయతీ సెక్రటరీలు ఆయా గ్రామాల్లోనే ఉంటున్నారు. 2018లో రిక్రూట్ అయ్యింది మొదలు.. ఆరు సంవత్సరాలుగా బదిలీలు లేకపోవడంతో.. తిష్ఠ వేసుకొని ఉన్నారు.ఇక స్థానచలనం లేకపోయే సరికి గ్రామ పంచాయతీ పాలనను అరచేతిలో పెట్టుకొని పాలిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.ఈ క్రమంలో.. బదిలీలు లేకపోవడంతో.. గ్రామాల్లో స్థానికంగా ఉన్నటువంటి పంచాయతీ పాలకవర్గంతో కలిసి చేతులు కలుపుతున్నారని సమాచారం అందుతోంది.ఈ నేపథ్యంలో.. పంచాయతీ కార్యదర్శులకు స్థానచలనం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గతంలో ఇలాంటి పరిస్థితి లేదని కానీ.. బీఆర్ఎస్ సర్కార్.. ఏర్పడిన తర్వాత సెక్రటరీలను ట్రాన్స్‌ఫర్లు చేసిందే లేదు.దీంతో.. అవినీతి అక్రమాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. గ్రామపంచాయతీ లలోని పాలకవర్గాల పదవీకాలం పూర్తవడంతో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు వచ్చిన విషయం అందరికీ తెలిసిన విషయమే.గ్రామాలలో గ్రామ సర్పంచులుంటేనే కార్యదర్శులు అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి.కార్యదర్శులు స్థానికంగా ఉంటూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వీరు సమయపాలన పాటించకుండా ఎప్పుడు పడితే అప్పుడు రావడం ఎప్పుడు పడితే అప్పుడు వెళ్ళడం వీరికి పరిపాటగా మారిందని విమర్శలు ఉన్నాయి.గ్రామాలలోని పరిపాలనపై అధికారుల స్థానచలనం చేయకపోవడంపై స్థానిక ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ అయినా.. పంచాయతీ సెక్రటరీలను ట్రాన్స్‌ఫర్ చేయాలని అంటున్నారు మరి దీనికి అధికారులు కసరత్తు చేస్తారా లేదా వేచి చూడాల్సిందే మరి...

# బడుగుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది..





**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 12 (అక్షరంన్యూస్):** ఇందిరాగాంధీ పరిపాలన నుండి నేటి వరకు కూడా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమవుతుందని పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకుల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందినబుర్ర కృష్ణ– రమ దంపతుల కుమార్తెలు లోహిత, అక్షిత ల ఓణీల ఫంక్షన్ మరియు కుమారుడు చి. వరుణ్ తేజ్ పంచ కట్టు వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ చిరంజీవిలను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదవులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలువురుతో చర్చించినపుడు మాట్లాడుతూ ఇందిరమ్మ పరిపాలనలో కట్టించినఇండ్లు నేటి వరకు అక్కడక్కడ కనబడుతూ ఉన్నవని, అదేవిధంగా కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి హయాంలో కులము మతంతో సంబంధం లేకుండా, రాజకీయాలకతీతంగా అడిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించడం వలన ఈరోజు దళిత వాడలు గాని, బీసీల కాలనీలు పక్కా ఇళ్లతో ఉన్నవని, సగటు మనిషి ఆర్థిక పరిస్థితులు మెరుగయ్యాయని, నాడు మధ్యతరగతి వారి భూములకు రియల్ ఎస్టేట్ వలన రేట్లు పెరిగాయని, గతంలో ఉన్నత చదువులు చదవాలంటే ఇతర రాష్ట్రాలకు వెళ్లి చదువుకునే దుస్థితి ఉందని, దానిని తిరగరాసి ఈనాడు ప్రతి ఒక్కరూ ఇంజనీరింగ్ లాంటి ఉన్నత చదువులను ప్రభుత్వమే రియంబర్స్ మెంట్ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది. అదేవిధంగా పాలేరు నియోజకవర్గం రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిహయాంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థాయికి చేరుకుంటుందని, గతంలో వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి సారథ్యంలో 70 సంవత్సరాల నుండి నీటి వనరులు లేక కరువుతో అల్లాడుతున్న తిరుమలాయపాలెం మండలంకు గోదావరి జలాలను తెప్పించారని, సస్యశ్యామలం చేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల యాదవ సంఘం నాయకులు బాలినేని శ్రీశైలం యాదవ్, పల్లెపైన శ్రీనివాస్, కన్నెబోయిన నరేష్, లోడిగ లింగమల్లు చెన్ను రవి యాదవ్, బుర్ర వెంకన్న, బుర్ర వీరబాబు, సాయి, గ్రామ కాంగ్రెస్ పార్టీ